


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 20 డిసెంబర్ 2024 14 పేజీలు



# ఇంటి పన్ను కడితేనే...

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

- గ్రామాల్లో కార్యదర్శుల హుకుం..?-
- పన్ను కట్టకపోతే,ఆన్లైన్ చేయమంటూ బెదిరింపులు.?
- ఆందోళనలో లబ్ధిదారులు

2లో..



సూర్య,రాయికల్

దేవుడు వరమిచ్చినా,పూజారి కనికరించడు అన్న చందంగా తయారైంది ఇందిరమ్మ ఇండ్ల సొంతింటి కళ.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరు పేదలకు సొంతిల్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారుల నుండి వినతులు స్వీకరించింది.కానీ క్షేత్ర స్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సర్వే,గ్రామం లో పంచాయతీ కార్యదర్శులకు అప్పగించడం తో వారు చెప్పిందే వేదం,చేసిందే న్యాయం అన్న చందంగా తయారైంది.జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలం లోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూరి గుడిసెలు,పెంకుటిల్ల లో,ఉమ్మడి కుటుంబంలో ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఇంటి పన్నులు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఉమ్మడి కుటుంబం లో వున్న ఇంటి పన్ను మొత్తం కట్టుతేనే వివరాలు ఆన్లైన్ చేస్తామంటూ కార్యదర్శులు బెదిరింపులకు పాల్పడుతున్నారని పలు గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

### ప్రతి విద్యార్థి ఆరోగ్య సంరక్షణే

## ప్రధాన ధ్యేయం..

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
- విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..
- పాముకాటు నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి..
- పెద్దాపూర్ గురుకుల పాఠశాల సందర్శన
- పాముల నుంచి విద్యార్థులకు అపాయం కలుగకుండా చూడాలని అధికారులకు కీలక ఆదేశాలు..

సూర్య మెట్‌పల్లి:-

గురుకుల పాఠశాలల్లో చదువుతోపాటు ప్రతి విద్యార్థి ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయమని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని (మిగతా 2లో)



### పెద్దాపూర్ గురుకులంలో

## విద్యార్థికి అస్వస్థత...

- పాము కాటు అని అనుమానం
- ఆసుపత్రిలో చికిత్స
- విద్యార్థులను పరామర్శించిన జిల్లా కలెక్టర్
- ఆరోగ్యం నిలకడగా ఉంది జిల్లా వైద్యులు





సూర్య మెట్‌పల్లి:-

పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇటీవల విద్యార్థులు పాముకాటుకు గురవడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటనలు మరవక ముందే అదే పాఠశాలలో బుధవారం ఎనిమిదో తరగతి చదువుతున్న మెట్‌పల్లి పట్టణం శివాజీ నగర్ కు చెందిన ఓంకార్ అఖిల్ అనే మరో విద్యార్థి అస్వస్థతకు గురి కావడంతో కోరుట్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో యాంటీ వీనామ్ ఇంజక్షన్ ఇచ్చి వైద్యం అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న డీఎంహెచ్వో కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్ లు బుధవారం ఆస్పత్రిలో ఉన్న అఖిల్ అనే విద్యార్థి ఆరోగ్యం పై ఆరాతీసి ఎలాంటి అపాయం లేదని తెలిపారు.విద్యార్థి తల్లిదండ్రులు మాత్రం అది పాము కాటే అని ఆరోపించారు. కాగా తాజాగా గురువారం ఎనిమిదో తరగతి చదువుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన (మిగతా 2లో)

### 54 రకాల వైద్య పరీక్షలను

## మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



- మహిళల ఆరోగ్యానికి సర్కారు అధిక ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద రూ.40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలంతా (మిగతా 2లో)

# ఇంటి పన్ను కడితేనే..ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మ కార్యక్రమం ఇందిరమ్మ ఇల్లు.**

తెలంగాణలో సొంతిల్లులేని పేదలకు ఇంటిని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.అభయ హస్తం పేరిట ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఈనెల 11న భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అయితే ఈ పథకానికి అర్హులు,మార్గదర్శకాలను ప్రభుత్వం ఖరారు చేసింది.ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు 4 దశల్లో నిర్మాణ వ్యయాన్ని అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.నిర్మాణ దశల ఆధారంగా అధికారుల పరిశీలన అనంతరం ఆధార్ ఆధారంగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్‌లో ఆ మొత్తాన్ని జమ చేయనున్నారు.ఖాళీ స్థలమున్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ప్రభుత్వం ఇవ్వనుంది.ఈ మ్మొత్తాన్ని రాయితీ రూపంలో లబ్ధిదారుడికి అందజేయనుంది.స్థలం లేనివారికి స్థలంతో పాటు,ఇంటి నిర్మాణానికి అంతే మొత్తాన్ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తొలిదశలో సొంత స్థలం ఉన్న వారితో ఈ పథకాన్ని ప్రారంభించనున్నది.ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణం కోసం లబ్ధిదారులకు దశలవారీగా డబ్బులు అందివ్వనుంది.బేస్‌మెంట్ స్థాయిలో రూ.లక్ష,పైకప్పు నిర్మాణం జరిగే సమయంలో రూ.లక్ష,పైకప్పు నిర్మాణం పూర్తయిన తరవాత రూ.2 లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.లక్ష ఇవ్వనుంది.

## పథకానికి అర్హులు వీరే..

లబ్ధిదారుడు విధిగా దారిద్ర్యరేఖ కు దిగువన ఉన్న వారై ఉండి,రేషన్ కార్డు ఆధారంగా లబ్ధిదారుడిని ఎంపిక చేస్తారు.లబ్ధిదారుడికి సొంతగా ఖాళీ జాగా ఉండాలి.లేదా ప్రభుత్వం స్థలం ఇచ్చి ఉండాలి.గుడిసె ఉన్నా,గడ్డితో పైకప్పును నిర్మించిన ఇల్లు,మట్టి గోడలతో నిర్మించిన తాత్కాలిక ఇల్లున్నా వారు కూడా అర్హులే.అద్దె ఇంట్లో ఉంటున్నా లబ్ధిదారుడు, వివాహమైనా ఉమ్మడి కుటుంబంలో ఉంటున్నా వారు, ఒంటరి మహిళ,వితంతు మహిళలూ కూడా లబ్ధిదారులే.గ్రామం లేదా మున్సిపాలిటీ పరిధి వారై ఉండాలి.

## ఇంటి పన్ను కడితేనే. ఇళ్ళ మంజూరు..

కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొందరి గ్రామపంచాయతీ కార్యదర్శుల నిర్వాహకం వల్ల ఆబాసు పాలవుతున్నది.ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా ఇంటింటా సర్వే నిర్వహించి ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉండగా,ఇంటి పన్ను కడితేనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామంటూ గ్రామాల్లో కార్యదర్శులు,గ్రామపంచాయతీ సిబ్బంది బెదిరింపులకు గురి చేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాయికల్ మండలంలోని పలు మేజర్ గ్రామపంచాయతీలతోపాటు,వివిధ గ్రామాలలో కార్యదర్శులు ఓ పక్క సర్వే నిర్వహిస్తూ,లబ్ధిదారుల నుండి ఇంటి పన్ను వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి పన్ను వసూలు ఇన్ని రోజులు గుర్తుకురాని కార్యదర్శులకు సర్వే అప్పుడే గుర్తుకు వస్తుందా అని ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో ఇందిరమ్మ సర్వే ఎలాంటి బెదిరింపులకు పాల్పడకుండా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని,సర్వే పేరిట ఇంటి పన్ను వసూలు చేస్తున్న కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయమై రాయికల్ మండల అభివృద్ధి అధికారి చిరంజీవిని వివరణ కోరగా ఇల్లు లేని నిరుపేదలే ఇంటి నిర్మాణ కోసం దరఖాస్తు చేసుకున్నారని,అలాంటి వారి నుండి ఇంటి పన్ను వసూలు చేయడం సబబు కాదని,ఒకవేళ గ్రామాల్లో లబ్ధిదారులను బెదిరింపులకు గురి చేస్తూ ఇంటి పన్ను వసూలు చేస్తున్న ట్లు ఫిర్యాదు చేస్తే,శాఖా పరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు.

# ప్రతి విద్యార్థి ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయం..

(మొదటి పేజి తరువాయి)

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గురుకుల పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలు పాములు, ఇతర విష పురుగులు రాకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పాము కాటు కేసుల నేపథ్యంలో మెట్‌పల్లి పెద్దాపూర్ లోని గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం సందర్శించారు. పాఠశాల చుట్టూ పరిసర ప్రాంతాలను తిరిగి పరిశీలించారు. పొదలు చెట్లు పెరగకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఈ విషయంలో అధికారులు బాధ్యత యుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలోని హాస్టల్ గదులు, బెడ్స్ ను పర్యవేక్షించారు. పాఠశాల ఆవరణలో ఉన్న పెద్ద చెట్ల పై పాములు ఉంటే పాములు పట్టే వారితో వాటిని పట్టించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అపాయం కలుగకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అత్యుత్తమంగా వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం సురక్షిత ప్రాంతంగా ఉండేలా తీర్చిదిద్దాలని, ఏలాంటి విష సర్పాలు క్రిమి కీటకాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పర్యవేక్షిస్తుండాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు. పాఠశాల వద్ద శుభ్రత పాటించడం తో పాటు,కిటికీలకు నెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఇలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్ల పాఠశాల ఆవరణ,హాస్టల్ ఆవరణలోకి విష సర్పాలు రాకుండా ఉంటాయని తెలిపారు. పాము కాటు నుంచి తప్పించుకునే మార్గాలు, ఒకవేళ పాము కాటు గురైతే ప్రథమ చికిత్స సంబంధించిన వాటిపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యకు అత్యధికంగా శ్రద్ధ తీసుకుంటుందని చెప్పారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందావద్దని విజ్ఞప్తి చేశారు.

ఆయన వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ, అధికారులు ఉన్నారు.

### 54 రకాల వైద్య పరీక్షలను

# మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

వీటిని సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ వైద్య పరీక్షలపై మహిళలకు ఆశావర్కర్లు, ఏఎన్ఎం లు గ్రామ గ్రామానా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కారా?నా గడ్డ సమీపంలో ఉన్న మోహతాజ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి ఇమ్రాన్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు, ఫలితాలు విధిగా నమోదు చేయాలని సూచించారు.గర్భిణులకు ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.రోజువారీగా చేస్తున్న వైద్య పరీక్షలు, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబోరేటరీ గదికి వెళ్లి అన్ని పరీక్షలు చేస్తున్నారా.. లేదా.. అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.హిమోగ్లోబిన్, సీబీపీ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. పరీక్షలు జాగ్రత్తగా చేయాలని, ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.మహిళలు.. రక్తహీనత లోపం బారిన పడకుండా పోషకాహారం తీసుకునేలా క్షేత్రస్థాయి సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డీఎంహెచ్ఓ వెంకటరమణకు సూచించారు. ఆరోగ్య మహిళ కింద చేసే వైద్య పరీక్షల వివరాల బోర్డును ప్రతి ఆసుపత్రిలో ఏర్పాటు చేయించాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి మంగళవారం మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది సేవా భావంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. మహిళలు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సూపర్ వైజర్ ఎంకే బేక్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థికి అస్వస్థత..

(మొదటి పేజి తరువాయి)

మరో విద్యార్థి బోడ యశ్వంత్. అస్వస్థతకు గురికావడంతో అలర్ట్ అయిన పాఠశాల సిబ్బంది కోరుట్లలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యశ్వంత్ ఆరోగ్యం నిలకడగా ఉండగా చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. తాజాగా గురువారం అస్వస్థతకు గురైన విద్యార్థి యశ్వంత్ పాము కాటుకు గురయ్యాడ లేదా ఏదైనా విషకీటకమా, మరేదైనా జరిగిందా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే. ప్రమోద్ కుమార్..**

తెలియని విషపురుగు కుట్టడం ద్వారా అస్వస్థతకు గురైన ఎనిమిదవ తరగతి విద్యార్థులు మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓంకార్ అఖిల్, సిరిసిల్ల జిల్లాకు చెందిన బోడ యశ్వంత్ ల ఆరోగ్యం నిలకడగా ఉందని. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే. ప్రమోద్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యుల బృందంతో ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ఉప వైద్యాధికారి ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ అజిత్ రెడ్డి లు ఉన్నారు.



## మహిళలు అధిక సంఖ్యలో పోటీలలో పాల్గొనడం సంతోషకరం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు అధిక సంఖ్యలో పోటీలలో పాల్గొనడం సంతోషకరమని లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి–సుధాకరరావు, కొప్పుల విజయలక్ష్మి – వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సెంటినరీ కాలనీ లోని సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు మహిళల కు నిర్వహించిన ఆటల పోటీలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి–సుధాకరరావు, కొప్పుల విజయలక్ష్మి–వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వీటిలో భాగంగా మహిళలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ, రోలింగ్ బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 23న సాయంత్రం 6.00 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి హరిణి, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు కోమలి, ప్రసన్న, లావణ్య, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నాగరాజు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ–2 ఏరియా వకీల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా వకీల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన న్యూమారేడుపాక గ్రామ ప్రజలకు ఈ నెల 21వ తేదీన తెలుగు తల్లి విగ్రహం వద్ద ఆర్జీ–2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం ( పర్సనల్ %డ% అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. కావున న్యూ మారేడు పాక గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.





# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం అంబేద్కర్ ప్రజా సంఘ నాయకులు కేంద్ర మంత్రి అమిత్ షావ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజ్య సభలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై రాజ్య సభలో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్‌ను స్మరించుకోవడం అమిత్ షాక్ ఇష్టం లేక అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అంబేద్కర్‌ను తలుచుకోవడం కంటే దేవుణ్ణి తలుచుకుంటే ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి పొందుతారని అనడంలో వారి అహంకార ధోరణికి నిదర్శనం అన్నారు. దేశం



లో జీవిస్తున్న ప్రతి ప్రాణికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్‌ను సబ్బండ వర్గాల ప్రజలు దేవుడిగా భావిస్తున్నారనే విషయం అమిత్ షాక్ తెలవకపోవడం వారి మూర్ఖత్వంగా భావిస్తున్నామన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు పార్లమెంట్ సాక్షిగా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని వీరు డిమాండ్ చేశారు. నేటి సమాజం అంబేద్కర్ ప్రాముఖ్యతను తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న పరిస్థితులను చూసి తట్టుకోలేకనే బిజెపి ప్రభుత్వం ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి బిజెపి పూర్తిగా వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను దేశము మొత్తం ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొడతామన్నారు. ఈ కార్యక్ర మంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, బత్తుల కమలాకర్, లింగంపల్లి కిరణ్, రాగుల రాంప్రసా ద్, నీరేటి ప్రసాద్, అక్కి సునీల్, నీరెటి శ్రీను, పిట్టల సతీష్, గుడిసె అరుణ్, నేదురి రాజు, గొంటి గణేష్, అలువాల అజయ్, దాసరి జగన్, పెగ్గర్ల రాజశేఖర్, అలువాల రాము పాల్గొన్నారు.

## సిద్దిపేట-ఇల్లంతకుంట నాలుగు వరుసల రహదారి పనులను ప్రారంభించాలి

**- మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు - జనవరి 1న పాదయాత్ర**

**సూర్య, ఇల్లంతకుంట**

సిద్దిపేట-ఇల్లంతకుంటకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి గ్రామీణ ప్రాంతమైన పట్టణ శోభను కల్పించాలని మంచి ఉద్దేశంతో,దృడ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదుకు సౌకర్యవంతమైన, మెరుగైన ప్రయాణాన్ని ఇక్కడి ప్రజలకు కల్పించాలని ఉద్దేశంతో మరియు అన్నపూర్ణ రిజర్వాయర్, మిడ్ మానేరు లకు పర్యాటకంగా అభివృద్ధి జరగాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ కోరిన వెంటనే 82 కోట్లతో పనులకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దానికి సంబంధించి



కిష్టాపూర్ నుండి ఇల్లంతకుంట మండల కేంద్రం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి రైతులకు నష్టపరిహారం ఇచ్చేందుకు సర్వే చేయాలని ఆర్ అండ్ బి శాఖ నుండి సిరిసిల్ల ఆర్డీవో భూసేకరణ నిమిత్తం లేఖను కూడా రాయడం జరిగిందని గుర్తు చేశారు. గొల్లపెల్లి, వెంకట్రావుపల్లి,చింతలకుంటపల్లె,ముస్కానిపేట, ఇల్లంతకుంట ప్రజలకు ప్రత్యక్షంగా, మిగతా గ్రామాల ప్రజలకు పరోక్షంగా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.ప్రస్తుత మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గెలిచి సంవత్సర కాలం పూర్తిఅయినా దీనిపై ఎలాంటి పురోగతి లేనందున,అదేవిధంగా ఇల్లంతకుంట నుండి కిష్టాపూర్ వరకు రోడ్డు విస్తరణ చేయకుండా తూతూ మంత్రంగా బీటీ రోడ్డు రెన్యువల్ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం జరుగుతున్నందున అట్టి తీరును నిరసిస్తూ 82 కోట్లతో గతంలో మంజూరైన నాలుగు వరసల రహదారి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అట్టి రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి రోడ్డు విస్తరణ చేయాలని, డిసెంబర్ నెల ఆఖరి వరకు రోడ్డు పనులు ప్రారంభించని యెడల జనవరి ఒకటో తారీకు నుండి కిష్టాపూర్ నుండి ఇల్లంతకుంట వరకు బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలంలో ఉన్నటువంటి రైతులను, మహిళలను విద్యార్థులను,యువకులను అన్ని వర్గాల ప్రజలను మరియు ఆయా గ్రామాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎతున పాదయాత్ర నిర్వహిస్తామని తేల్చి చెప్పారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నరసింహా రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వడియాల సత్యనారాయణ రెడ్డి, రెడ్డి ముత్తారెడ్డి, కోలపురి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల సంఖ్యను పెంచాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యార్థులకు బస్సుల సంఖ్యను పెంచి సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వున్న గ్రామాలకు బస్సులను నడపాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిపో మేనేజర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు బస్సులను నడపాలని,విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వీరిని దృష్టిలో ఉంచుకొని బస్సులను సమయానుకూలంగా నడిపించాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం తరపున సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి అధికారుల,ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు,నవీన్,ముగ్ధం అనిల్ గౌడ్,తడిగోపుల వినయ్,సామల శ్రీకాంత్,శ్రీనివాస్, దేవరాజు పాల్గొన్నారు.

## నేడే అంజన్న హుండీల లెక్కింపు

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయ హుండీల లెక్కింపు శుక్రవారం ఉదయం చేపడుతున్నట్లు ఆలయ ఈవో ఎ.మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీల లెక్కింపు దేవాదాయ శాఖ, జగిత్యాల డివిజన్ పరిశీలకులు, వ్యవస్థాపక కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో జరుగుతుందని ఆయన తెలిపారు.

## వృద్ధుడి సొమ్ము దొంగిలించిన వ్యక్తి రిమాండ్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలోని యూనియన్ బ్యాంకులో శాత్రాజుపల్లి చెందిన గుడిసె మాణిక్యం వద్ద డబ్బులు దొంగిలించినసిరిసిల్లకు చెందిన పిసుక వెంకటేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వీర ప్రసాద్ తెలిపారు.అకౌంట్ నుండి డబ్బులు తీసుకుని లెక్క నిందితుడు వెంకటేష్ మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకుని అందులో నుంచి 2,000 రూపాయలు అతనికి తెలియకుండా తీసి మిగిలిన డబ్బులు అతని కి ఇచ్చి అక్కడ నుంచి పారిపోయాడని గుడిసె మాణిక్యం ఫిర్యాదు మేరకు పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితుడైన పిసుక వెంకటేశంను పచుకున్నట్లు తెలిపారు.

## నమిలిగుండుపల్లికి ఆర్టీసీ బస్సు సేవలు

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామం నుంచి కరీంనగర్ వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం గ్రామ ప్రజల సమక్షంలో గురువారం ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక చాలా అవస్థలు ఎదుర్కొనడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. నేటితో ఆ సమస్యలు తొలిగేయని, బస్సు పునప్రారంభానికి సహకరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విలేకరుల సమస్యలపై నిరంతర పోరాటం

**- ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు మోర శ్రీకాంత్**

**సూర్య తంగళ్లపల్లి**



పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు మోర శ్రీకాంత్ అన్నారు.తంగళ్ళపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా పూర్మాని రాంలింగా రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మోర శ్రీకాంత్ నవతెలంగాణ,ఉపాధ్యక్షుడిగా దుబ్బాక రాజు,ప్రధాన కార్యదర్శిగా రెడ్డి రాజశేఖర్, కోశాధికారిగా గదగోని సాగర్,సహాయ కార్యదర్శిగా గ్యాదనవేని మధు,సాంస్కృతిక కార్యదర్శిగా రెడ్డిమల్ల దేవరాజు,ముఖ్య సలహాదారులుగా సామల గట్టు,వెంగల శ్రీనివాస్ లు ఏకగ్రీవమయ్యా రు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మోర శ్రీకాంత్ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్‌ను 2017లో స్థాపించామని, అప్పటి నుండి నేటి వరకు మండలంలోని పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పలు సమస్యలను పరిష్కరించుకున్నాం.నూతనంగా వచ్చిన పాత్రికేయులకు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులకు పలువురు నాయకులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలగం అనిల్ రావు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు మీకు రక్షణ కవచంగా ఉంటా

**- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**




సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యో గుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేం దుకు కృషి చేస్తానని కరీంనగర్-అదిలాబా ద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు గత కొన్ని రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మెకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుం దని ఎవరు ఆందోళన పడొద్దని,ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టు కుంటుందని, ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.మీ న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఏ ఒక్కరు అధైర్యపడవద్దని త్వరలోనే ప్రభుత్వ మీకు శుభవార్త చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా పాటి రాజం వర్ధంతి

**సూర్య గంభీరావుపేట**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేరెళ్ల నియోజకవర్గం శాసనసభ్యుడు గంభీరావుపేట నివాసి దివంగత పాటి రాజం 31వ వర్ధంతి వేడుకలు గురువారం పాటి రాజం కుటుంబ సభ్యులు బంధువులు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాటి రాజం సోదరి కైలాసమ్మ కూతురు పాటి ప్రణీత, చెరుపల్లి భాను, పంచాయతీ ఈవో లక్ష్మణ్, పాటి రాజం విగ్ర హ ప్రతిష్టాపన కమిటీ కో కన్వీనర్ మల్యాల రాజ్వీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి, గంధ్యాడపు రాజు, బండ రమేష్, టేకుమల్ల బాలయ్య, అక్కపల్లి బాలయ్య, రాచర్ల పార్థసారథి శర్మ, ఎడబోయిన ప్రభాకర్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న వాలీబాల్ పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణా రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఆదేశాల మేరకు సీఎం కప్ 24 క్రీడా పోటీలు ఉమ్మడి జిల్లా నుండి వాలీబాల్ క్రీడా పోటీలను ఈనెల 21 శనివారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం రాజీవ్ నగర్ లో నిర్వహించబడును.ఇట్టి వాలీబాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కరీంనగర్,పెద్దపల్లి,జగిత్యాల,రాజన్న సిరిసిల్ల జిల్లాలకు సంబంధించిన వాలీబాల్ టీమ్స్ పాల్గొంటున్నాయని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ.రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు చేతివ్రాత పైన దృష్టి సారించాలి

## - శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ అనగల్లా రాజేంధర్

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆఫ్ ఎక్సలెన్సీ హైస్కూల్లో గత పది రోజుల నుండి 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు చేతివ్రాత ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనగల్లా రాజేంధర్ మాట్లాడుతూ చేతివ్రాత సక్రమంగా లేని విద్యార్థులకు మెలకువలతో కూడిన శిక్షణ ఇస్తూ ఉండటంతో చేతివ్రాతలో మార్పు వస్తుందన్నారు. చదువుతోపాటు అందమైన రాత విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చేతిరాత అందంగా ఉంటే వారి వ్యక్తిత్వం కూడా తెలుసుకునే ఆవకాశం ఉంటుందని తెలిపారు.అందమైన రాత మన



తలరాతలను మారుస్తుందని చేతిరాత ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపల్ అన్నారు.ఆనంతరం ప్రముఖ చేతివ్రాత శిక్షకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ చేతివ్రాతను అందంగా తీర్చిదిద్దడానికి శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపాడు. ఓవెల్, స్ట్రోక్,స్లాంట్ తదితరాంశాలపై 10 రోజుల నుండి శిక్షణ ఇస్తూ ప్రతిఅక్షరంపై విద్యార్థులకు అవగాహన కల్పించాము అన్నాడు. రోజుకు గంట సమయం కేటాయించి అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు వ్యాసాలు అందంగా రాయడం నేర్పించామని తద్వారా పిల్లలకు అందంగా చేతివ్రాత అలవాడిందని విద్యార్థులు చక్కగా చేతిరాత నేర్చుకున్నారని ఆనందం వ్యక్తం చేశాడు. ఆనంతరం కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి అందమైన చేతివ్రాత శిక్షణ ద్వారా మా చేతివ్రాత ఎంతో మారిందని ఈ వ్రాత మాకు అందమైన భవిష్యత్తును ఇస్తుం దని ఆనందం వ్యక్తం చేశారు. ఆనంతరం చేతి వ్రాతలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ అనగల్లా రాజేంధర్, ఉపాధ్యాయులు, సబ్ ట్రేనర్ అజయ్ పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షునిగా నవీన్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని 25 వార్డ్ లోనీ 168 బూత్ అధ్యక్షునిగా మ(ద్రి)పెల్లి నవీన్‌ను నియమించినట్లు జగిత్యాల జిల్లా ప్రధానకార్యదర్శి కోరుట్ల ఇంచార్జీ డా.యాదగిరి బాబుఒక ప్రకటనలో తెలిపారు. నవీన్ నియామకం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాడవేనినరేష్, సోరుపాక రమేష్, బీజేవైఎం అధ్యక్షుడు కలాల సాయిచంద్, ఎర్రా రాజేందర్, చెట్పల్లి సాగర్, రాచకొండ రంజిత్, రాచకొండ మహేష్, మారుపాక గంగాధర్, చిరిమల్ల అరుణ్, సూతరి కిషోర్, ఎడమనపల్లి సాయి, హరీష్, సుతరి తరుణ్, మామిడిపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకుల అరెస్టు

**సూర్య పెగడపల్లి**



ఎస్సీ వర్గీకరణ నిం సిస్తూ హైదరాబాదులో హాలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న పెగడపల్లి మాల సంఘ నాయకులను గురువారం ముందస్తుగా పెగడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పోనగంటి రాజయ్య,మండల అధ్యక్షులు కమాద్రి అరుణ్, బుపెల్లి ఏసురత్నం, సీగిరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపుర్ గురుకుల విద్యార్థుల రక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి

**సూర్య-కోరుట్ల**



పెద్దాపుర్ గురుకుల పాఠశాలలో గతంలో జరిగిన విద్యార్థుల మరణాలు మరవక ముందే మరో సంఘటన జరగడం బాధాకరమని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం కోరుట్ల పోలీసులు అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావును వారి అనుచరులను పేట భాస్కర్ పరామర్శించారు. గతంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పెద్దాపుర్ గురుకులంలో పాముకాటుకు గురైన విద్యార్థులను, పాఠశాలను సందర్శించారని అన్ని విధాలుగా అదుకుంటామని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు అదేశాలు జారీ చేసినప్పటికి అమలు కాకపోవడం విచారకరమన్నారు. విద్యార్థులు మళ్లి పాము కాటుకు గురికావడంతో అందోళనలు మొదటికి వచ్చాయాని విద్యార్థులను పరామర్శించించేందుకు వచ్చిన ప్రతిపక్షాలులని అరెస్ట్ చేయడం వల్ల ప్రభుత్వ పని తీరు పై అనుమానాలు వ్యక్తమవున్నాయని పేట భాస్కర్ అన్నారు.

## జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలి

**సూర్య, రాయికల్**



జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని తెలంగాణ మలమహనాడు యువజన రాష్ట్ర అధ్యక్షులు జాన గోపి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ నకు వ్యతిరేఖంగా హాలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా రాయికల్ పోలీస్‌లు మాల మహానాడు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు పూర్తిగా తొలగించడానికి పన్నిన పన్నాగామే ఈ వర్గీకరణ అని, మా ఓట్లతో గెలిచి మమ్మల్ని విభజించి పాలించాలనే కుట్రలో భాగంగా వర్గీకరణ అంశంను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. నిజంగా దళితులపై ప్రేమ ఉంటే జనాభా ప్రాతిపదికన ప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అరచేతులు అడ్డు పెట్టి సూర్యుణ్ణి ఆపలేరు, ఎన్ని అరెస్టులు చేసిన మాలల ఉద్యమాన్ని అనుచలేరని, మా దళితుల ఐక్యతను విడదీయలేరు అని నినదించారు.

## పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య-కోరుట్ల**



మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మెట్ పల్లి పట్టణనికి చెందిన విద్యార్థి అఖిల్, సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యశ్విథ్ లు పాము కాటుకు గురై కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గురువారం పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యు లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సర ప్రజా పాలన అని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలుసంవత్సరం పూర్తవుతున్న విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటనిఇప్పటికైన విద్యాశాఖకు మంత్రిని కేటాయించి గురుకుల పాఠశాలలపై ద్రుష్టి పెట్టాలని అన్నారు. ఆయన వెంట బి ఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, దారిశెట్టి రాజేష్, పేర్ల సత్యం,ఫాఇం,అతిక్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల సబ్ జైల్ లో రిమాండ్ ఖైదీకి గుండెపోటు

### - చికిత్స పొందుతూ మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మాల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం గురువారం తెల్లవారు జామున గుండె పోటుకు గురయ్యాడు. జైలు సిబ్బంది సబ్ జైల్ నుండి హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందాడు.రేప్ కేసులో నిందితుడిగా ఉన్న మల్లేశంను 15 రోజుల క్రింతం జైలుకు తరలించారు.

## మహిళా రక్షణ చట్టాల గురించి అవగాహన సదస్సు

**సూర్య ఎండపల్లి**




మండలంలో, జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా, ఎండపల్లిలో వివో వరలక్ష్మి సమైక్య సంఘం సమావేశానికి హాజరై బేటి బచావో బేటి పదావో పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం మండల తహసీల్దార్ ను కలిసి పోష్ అక్ట్ ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపుల చట్టం 2013 కి సంబంచిన పోస్టర్,చట్టం గురించి ,తెలియజేయ చేస్తూ,అలాగే గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బేటి బచావో బేటి పడవో ఆక్షన్ ప్లాన్‌లో బాగంగా మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి, మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం సఖి సేవలు, అంగన్వాడి సేవలు, తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి సమైక్య సంఘం వివో మమత, మండల విద్యాధికారి,తహశీల్దార్ రవికాంత్, మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు రామచంద్రం,ఉపాద్యాయ బృందం,జిల్లా మహిళా సాదికారిత సభ్యులు గౌతమి, స్వప్న, హేమశ్రీ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌పై తహసిల్దార్‌కు ఫిర్యాదు

**సూర్య,రాయికల్**

మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 36 గల డీలర్ సమయపాలన పాటించకుండా,గ్రామస్తులకు సరైన సమయంలో నిత్యవసర సరుకులు అందివ్వడం లేదని,అట్టి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన తునికి నాగరాజు రాయికల్ తహసిల్దార్ ఎం. ఎ.ఖయ్యూం కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాగరాజు పత్రిక ప్రకటనలో వివరాలు వెల్లడిస్తూ సదరు డీలరు గ్రామంలో నిత్యావసర సరుకుల పంపిణీలో తీవ్ర జాప్యం చేస్తున్నాడని,డీలర్ తో పాటు ఇతర ఇన్సూరెన్స్ కంపెనీ,మార్కెట్ యార్డులో ఉద్యోగం నిర్వహిస్తున్నాడని తద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు అందివ్వడంలో జాప్యం చేస్తున్నాడని, అట్టి వ్యక్తి పై శాఖా పరమైన చర్యలు తీసుకొని రేషన్ డీలర్ నుండి తొలగించాలని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

## జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**సూర్య ఎండపల్లి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుల్లకోటలో జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము ఆకస్మికంగా సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల్ని పరిశీలించి ప్రగతిని విశ్లేషించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పలు సూచనలు అందిస్తూ విద్యార్థులకు చక్కగా చదివి 10 జీపీఏ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్రం, సెక్టోరియల్ అధికారి రాజేష్, ఉపాధ్యాయులు మునీందర్, శనిగరపు రవి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, ప్రసన్న, దీపిక, రమేష్, సరస్వతి, జ్యోతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు మల్యాలలో జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

**సూర్య మల్యాల**



జగిత్యాల జిల్లా మల్యాల ఎక్స్ రోడ్ వద్ద ఆల్ఫోర్ట్స్ (ఎన్ ఎస్ వి) పాంశాలలో శుక్రవారం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమెన్స్, మెన్స్, బాల బాలికలకు 11, 13, 15, 17,19 సంవత్సరాల విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి పోడేటి శ్రీకాంత్ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 11 గంటలకు ఒర్జినల్ ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని, ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ చివరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.





# అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

## - మంథని దళిత ప్రజా సంఘాల డిమాండ్

**సూర్య మంథని**

పార్లమెంట్ సమావేశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని మంథని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యావత్ భారత దేశ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మంథనిలోని ఆయన విగ్రహానికి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి, విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచి లాగా రాజ్యాంగ రచన చేసి మన భారత దేశ లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర సామ్యవాద సెక్యులర్ దేశంగా భారతదేశం ఉండాలని రాజ్యాంగ రచన చేస్తే, నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ పేరు పదేపదే



అనడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని, అదే దేవుని పేరు తలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని దేశంలో మత చాందసవాదులు, మనుధర్మ శాస్త్ర వాదులు మాట్లాడే మాటలు మాట్లాడి రాజ్యాంగ నిర్మాతను అవమానించడం, అమిత్ షా అహంకారానికి నిదర్శనం అని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్టేనని, కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, నాయకులు నరేంద్ర మోడీప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద తిరుపతి,బెజ్జంకి దిగంబర్,మంథని శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యల మొండి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల సురేష్, ఇరుగురాల ప్రసాద్, బాబు రవి,ఉప్పట్ల మాజీ సర్పంచ్ బడికల నరసయ్య,పుట్టపాక మాజీ సర్పంచ్ కన్నూరి రవి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రింకల సురేష్, ఆర్లసది తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలంగా అపరిష్కృతమైన సమస్యలు పరిష్కరించాలి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గత దశాబ్ద కాలంగా అపరిష్కృతమైన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని PMTA -TS రాష్ట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అనుముల పోచయ్య మాట్లాడుతూ సంఘం దశలవారీగా నిరసన కార్యక్రమాలు తెలపాలని ఇచ్చిన పిలుపుమేరకు ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోడల్ ఉపాధ్యాయ బృందము నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతూ అధికారులకు వినతి పత్రాలు అంద చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి అరుణ శ్రీ కి



PMTA-TS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య, జిల్లా అధ్యక్షులు ఆకుల రమేష్‌లు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య మాట్లాడుతూ ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి మోడల్ స్కూల్లను విద్యాశాఖలో విలీనం చేసి, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు. ఒకే నోటిఫికేషన్ కింద ఎన్నిక కాబడి, తగిన మెరిట్ అర్హత ఉన్నప్పట్టికీ అడ్మినిస్ట్రేటివ్ కారణాల వల్ల దశల వారీగా నియామకాలు చేపట్టడం వల్ల జరిగిన నష్టాన్ని నోషనల్ సర్వీస్ కల్పించుట ద్వార న్యాయం చేయాలని, చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రమోషన్లు చేపట్టాలని కోరారు. ఈ సమస్యలు దశాబ్ద కాలంగా పరిష్కారం కానందున నేడు ప్రజపాలనలో పరిష్కారం కోసం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి సానుకూల పరిష్కారం లభించే వరకు PMTA-TS సంఘం ప్రకటించిన నిరసన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని తెలిపారు.

### ఇందిరమ్మ గృహ సర్వే ను పరిశీలించిన మంథని డీ.ఎల్.పి.ఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ఇందిరమ్మ గృహల సర్వేను గురువారం మంథని డీ.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్ పరిశీలించారు. మండలంలోని ముస్త్యాల, జల్లారం, చందనాపూర్ గ్రామాలలో జరుగుతున్న ఇందిర మ్మ ఇండ్ల సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజుకు 50 ఇండ్లు సర్వే తగ్గకుండా చేయాలని, అలాగే సర్వే జరుగుతున్న క్రమంలోనే 100%ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వేను ఉదయం 7 గంటలకే ప్రారంభించాలని, ఇట్టి సర్వేను అతి ముఖ్యమైనదిగా భావించి గడువు తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### యాచకులకు దుప్పట్లు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లిలో ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కైలాస నరేష్, కోల మృత్యుంజయం, నార్ల శ్రీధర్, గుర్రాల రాజు ల ఆర్థిక సహకారంతో యాచకులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా కోఆర్డినేటర్ అన్నాడి వెంకట్ రెడ్డి, అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య, కార్యదర్శి చింతపండు రాజమల్లు, ఉపా ధ్యక్షులు గుంటి కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు గందు వెంకటేశం, వైద దశరథం, జయపాల్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నమోదు యాప్‌లో పకడ్బందీగా చేయాలి

**- డి ఎల్ పి ఓ వేణుగోపాల్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఇందిరమ్మ ఇండ్ల నమోదు ప్రక్రియ యాప్‌లో పకడ్బందీగా చేయాలని డి ఎల్ పి ఓ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నమోదును వేరు వేరుగా ఎంపీడీఓ శ్రీనివాస్‌లు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి వారి వివరాలు తప్పులు లేకుండా యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

### పోలీసుల అదుపులో మాల మహానాడు నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఎస్.సీ-ఏ,బీ,సీ,డీ వర్గీకరణ వ్యతిరేక సమితి రాష్ట్ర నాయకత్వం అసెంబ్లీ ముట్టడినీ పిలుపునివ్వగా రామగిరి మండల మాల మహానాడు నాయకులను ముందస్తుగా గురువారం రామగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్.సి వర్గీకరణ ను నిరసిస్తూ మాల మహానాడు నాయకులు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని సమాచారం మేరకు రామగిరి పోలీసులు పలువురు నాయకు లను అరెస్టు చేశారు. మాల మహానాడు నాయకులు కట్ట శ్రీనివాస్, కొవ్వూరు బానేష్, మద్దెల. ఓదెలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రాష్ట్రంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు నెరవేర్చాలని అన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, మండల అధ్యక్షులు పర్స సమ్మయ్య, బిజెపి సీనియర్ నాయకులు రాంసింగ్, అక్కేపల్లి క్రాంతి కుమార్, శివంగారి సతీష్, బెజ్జంకి దిలీప్, రాజవీర్, ఎం డి ఫహీం, సందీప్, మనోహర్, జగన్ ల తో పాటు రాష్ట్ర నాయకులు కుంభాల సుధాకర్, కేజిబివి రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు సుందరగిరి శ్రీనివాస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, పాల్గొన్నారు.

### 21న కమాన్ పూర్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజారులో ఈ నెల 21న పర్ఫ్యాన్ మెడికేర్ ఆసుపత్రి కరీంనగర్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు మచ్చగిరి రాము తెలిపారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2 డిఈకో పరీక్షలు చేయబడుతుందని వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వర వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకులు మల్యాల అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన రేణికుంట్ల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయము 50 కిలోల బియ్యం అందజేసి సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రానవేన క్రాంతి, దర్మల రాములు,కొంతం మధుకర్, తాండ్ర సురేష్, బందెల శ్రీనివాస్, మద్దుల నరేష్, రాచకొండ రాజు, రేణికుంట భాస్కర్, రేణికుంట సాయి తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఆర్ టి సి డయల్ యువర్ డిపో మేనేజర్

**సూర్య మంథని**



ఆర్ టి సి ప్రయాణికుల నుండి సలహాలు, సూచనల కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చేపట్టనున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్, శ్రావణ్ కుమార్ తెలిపారు.ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు, ఇంకా ఏ ఇతర అంశాలైన కూడా తెలియ జేయవచ్చునని, డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులు,ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం కోసం 7382825923 పోన్ నెంబర్ ను సంప్రదించాలని డిఎం పేర్కొన్నారు.

### సమగ్ర సమ్మెలో తల్లికి సపోర్టుగా

**సూర్య పెద్దపల్లి**



పిఆర్సి అమలు, ఉద్యోగ భద్రత, వేతనం పెంపు వంటి డిమాండ్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌సీ ఆఫీస్ ఎదుట కొనసాగిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న తల్లికి మద్దతు తెలుపుతూ ప్లకార్డు చేతబట్టి నిరసనలో పాల్గొన్న చిన్నారి.

# ఉన్నది మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఉలుకెక్కువ

## - మా నాయకుని విమర్శిస్తే ఊరుకోం - వెయ్యి కోట్ల అభివృద్ధి ఎక్కడ?
## - కోనరావుపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్

**సూర్య కోనరావుపేట**



బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావును విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థాయికి మించి మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆరోపించారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనరావుపేట మండలం కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరచి చల్మెడను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. వేములవాడ ఆలయంలో కోడెల విషయంలో జరిగిన అవినీతి బాగోతం గురించి మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఉలికెందుకని విమర్శించారు. కోడెలను కళేబాలకు తరలించిన విషయంలో స్థానిక ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డిలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ కానరావడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఏడాది కాలంగా చేసిందేమీ లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లతో మల్కాపేట రిజర్వాయర్ నిర్మించి ఒక టిఎంసి నీరు నింపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచిన మరో టీఎంసీ కూడా నింపకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులారా మరోసారి మా నాయకుని విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు. మల్కాపేట గ్రామాన్ని చూస్తే అభివృద్ధి కనిపిస్తుందని ఆయనను విమర్శించే స్థాయి మీది కాదని అన్నారు.తన స్వంత ఖర్చులతో బడి,గుడి నిర్మించారని పేర్కొన్నారు. చల్మెడ మండల అభివృద్ధికి 52 కోట్ల నిధులను మంజూరు చేపిస్తే, అట్టి నిధులను మళ్లించి అభివృద్ధికి అడ్డుపడ్డది మీరు కాదా అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయక ఇలాంటి లేని పోనీ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ కాశావేణి మహేష్,మాజీ సర్పంచ్‌లు మంతెన సంతోష్, గోపు పర్శరాములు, కెందే గంగాధర్,కాదాసు సంతోష్,బిఆర్ఎస్ నాయకులు పోకల సంతోష్, అరె మహేందర్, బొజ్జ మల్లేశం, జీవన్ గౌడ్, సిద్దంశెట్టి శ్రీనివాస్, రమణారెడ్డి, కాశావేని మహేష్,కుంటేల్లి నాగరాజు, రత్నాకర్ రెడ్డి, శివతేజరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలలోరాష్ట్ర స్థాయిలో ఎంపిక

**సూర్య ఎండపల్లి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ డిస్టిక్ లెవెల్ డిస్కస్ త్రో జూనియర్స్ విభాగంలో ఎండపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక్ మోడీ స్థానం సాదించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. పాఠశాల విద్యార్థి,రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పిడి కృష్ణవేణి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హాఫీజ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జగిత్యాల జిల్లా వాలీ బాల్ ప్రధాన కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి అలాగే గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని, కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని, దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని, ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## గంజాయి, డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య ముస్తాబాద్**



విద్యార్థులు, మహిళలు చెడు అలవాట్లకు అలవాటు పడకుండా,గంజాయి,డ్రగ్స్ బారిన పడకుండా వారి జీవితాలను నాశనం చేసుకోకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి గంజాయి డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలని,విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాంలకు దూరంగా వుండాలని, మహిళలపై వేధింపులకు అఘాయిత్యాలు, సోషల్ మీడియా వేధింపులు,ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్,ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా వుండాలని, మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షి టీం నంబర్ 87126 56425 నంబర్‌కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయనీ అన్నారు.ప్రతి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలాలు,గంజాయి, కీట్ల సహాయముతో తనిఖీలు చేపట్టి 93 కేసులలో211 మందిని అరెస్ట్ చేసి 41 కిలోల గంజాయి స్వాధీన పరచుకున్నారు.ఈ కార్యక్రమములో సీఐ మొగిలి,ఎస్సై గణేష్, షి టీం ఏ ఎస్సై ప్రమీల,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వర ఎత్తిపోతల సాగునీటి సహకార సంఘం ఎన్నికలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలోని ముక్తేశ్వర ఎత్తిపోతల సాగునీటి వినియోగదారుల సహకార సంఘం ఎన్నికలు ఈ నెల 28వ తేదీ న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి యం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి ఎన్నికకు 19తేది నుంచి 21తేది వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందాని, దీనికి గాను అభ్యర్థులు షెడ్యూల్ తెగకు చెందిన వారు రూ.500నుంచి రూ.750 వరకు, జనరల్ క్యాటగిరికి చెందిన వారు రూ.1000 రూపాయల రుసుము చెల్లించాలని తెలిపారు.ఎన్నికల పూర్తి అయిన అదే రోజు మ.2:30 ఓట్ల లెక్కింపు పక్రియ, ఫలితలను ప్రకటించుతమని ఎన్నికల అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విరాళం

**- పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు కదిలిన యువత**
**- మౌళిక వసతుల కోసం విరాళాల అందజేత**

**సూర్యా వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జన పల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన యువకులు ముందుకు కదిలారు. స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థుల సమక్షంలో రూ.10 వేలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు అందజేశారు. అంతకు ముందు గ్రామానికి చెందిన న్యాత కిషోర్ విద్యార్థులకు రూ.5 వేల విలువైన టై, బెల్టులు, గుర్తింపు కార్డులు అందజేయగ, అడవిపదిర కు చెందిన తిప్పారపు భాస్కర్ రూ.5వేల విలువ చేసే మైక్ సెట్ అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్కూల్ డెవలప్మెంట్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, నాయకులు భూమయ్య, అడ్వకేట్ గజ్జల ప్రశాంత్, స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ ఇంచార్జ్‌లకు సన్మానం

**సూర్య జగిత్యాల**



బిజెపి సంస్థాగత పర్వం 2024 కార్యక్రమంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల పట్టణంలో బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన దూరిశెట్టి మమత (191), మేడిపల్లి పుష్ప రెడ్డి (142) అధ్యక్షులు బూత్ ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వారికి బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ధర్మారావుతో పాటు జగిత్యాల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాగిళ్ల సత్యనారాయణ, యాదగిరి బాబు, పట్టణ ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మామిడాల రాజుగోపాల్, కాశెట్టి తిరుపతి, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి పట్ల నిర్లక్ష్యం తగదు

**సూర్య, హుజురాబాద్**



టిబి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, టిబి వ్యాధి సోకిన తర్వాత దాని పట్ల నిర్లక్ష్యం తగదని, వైద్యుల సలహాతో వ్యాధి తగ్గించుకోవచ్చని డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని పాతవాడ, మామిండ్లవాడ, బుడగ జంగాల కాలనీ, కిందివాడ లలో ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. వంద రోజుల టీబి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది గ్రామ గ్రామాన ప్రజలను టిబి వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి ప్రమాదకారి కాదని, కానీ దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల ఇతర వ్యాధులకు కారకమవుతుందని అన్నారు. వైద్యుల సలహాలు, సూచనల మేరకు సరైన మందులు వాడితే తగ్గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా జరిగే పరీక్షలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల వాడ పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ జరీనా, ఎన్టిసీపీ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కిరణ్, వైద్య సిబ్బంది నిషాన్, సత్యం, యేసుమని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శీలం రాజ్ కుమార్‌ను పరామర్శించిన మంత్రి

**సూర్య మంథని**



హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మంథని పట్టణం శ్రీపాద కాలనీకి చెందిన శీలం రాజ్ కుమార్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. రాజ్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, ఆయనను పరామర్శించి, ఆరోగ్యపరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను శ్రీధర్ బాబు కోరారు.

## ఆకట్టుకున్న వెల్ బేబీ షో

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన వెల్ బేబీ షో పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి పోటిలకు సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1 ఉద్యోగుల బాల బాలికలను అందంగా ముస్తాబు చేసి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో 38 మంది ఉద్యోగుల కు చెందిన 5 సంవత్సరాల లోపు బాలబాలికలు చాల ఉత్సాహంగా పాల్గొనడం కనిపించింది. వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, ఆకర్షనీయమైన వస్త్రదారణ, అందమైన ముఖ వర్చస్సు, బుడి బుడి అడుగుల సవ్వడి పరిగణలోకి తీసుకొని పిల్లలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. బేబి కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్, ప్రిన్సేన్స్ పోటీలను నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎంపికయిన పిల్లలకు సింగరేణి ఆవిర్భావ ప్రధాన వేడుకల్లో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ డి.కిరణ్ బాబు, ఏఐటీయుసి నాయకులు కె.స్వామి, మడ్డి ఎల్లయ్య, ఆరేల్లి పోషం, సేవా సెక్రటరి శిరీష, జాయింట్ సెక్రటరి బీనసింగ్, చిలుక లక్ష్మి, నీరజ కిరణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు క్రీడలలో రాష్ట్రస్థాయిలో గంగాధర టీజీ ఎం ఆర్ ఎస్ విద్యార్థులు ఎంపిక

**సూర్య గంగాధర**



గంగాధర మండలం టీజీ ఎం ఆర్ ఎస్ విద్యార్థులు సీఎం కప్పు క్రీడలలో రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ వారుణి తెలిపారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్పు పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కబడ్డీ పోటీలలో అయేషా సిద్దిక శివాత్మక ఎంపిక కాగా అథ్లెట్స్‌లో హయేషా, సిద్దికా, శివత్వకతో పాటు నస్రా, ఫిర్దోష్ జిల్లా స్థాయిలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో నస్రా, ఫిర్దోష్ అథ్లెటిక్స్‌లో ఎనిమిది వందల పరుగులలో శివాత్మక ఇద్దరు మొదటి స్థానంలో నిలిచారు. జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిచి వేశాయని, బిజెపి నాయకత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి, అమిత్ షాపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవుడు వేరు అంబేద్కర్ వేరు అని దేవుని పూజిస్తాం అంబేద్కర్ను గౌరవిస్తామని చెప్పారు.దేవుడు అంబేద్కర్ మధ్య చిచ్చుపెట్టిన రాజ్యాంగంపై అవగాహన లేని వ్యక్తి కేంద్ర మంత్రి పదవిలో ఉండటం దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అభివర్ణించారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని



తలిస్తే స్వర్గానికి పోతారంటూ వ్యాఖ్యానించిన అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు,బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అమిత్ షా అవమానపరిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బిజెపి, ఆర్ఎస్ఎస్ యొక్క మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం రిజర్వేషన్లను సమీక్షించాలని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని, మొన్నటి ఎన్నికల సమయంలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అమరులపై ఇలా బిజెపి ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఈ దేశంలో గొంతెత్తిన ప్రతి ఒక్కరిపై బిజెపి నేతలు అక్కసుతో మాట్లాడుతున్నారని ఇదోరకం నయా దందాకు తెరలేపారని విమర్శించారు. ఇలాంటి నీచ వ్యాఖ్యలు దౌర్భాగ్యపు పనులు మానుకోకుంటే భవిష్యత్తులో బిజెపికి అడుగడుగున గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, నాయకులు సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ష మల్లేశం,ఆకుల నర్సయ్య,గంట శ్రీనివాస్,కాషెట్టి శ్రీనివాస్,మెండి చంద్ర శేఖర్,కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, ముల్కల కవిత,సలీం,జ్యోతి రెడ్డి,రజితా రెడ్డి,మెరాజ్,అస్తపురం తిరుమల, మహాలక్ష్మి,శేహెన్ష,అష్రాఫ్, బషీర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల విజ్ఞాన యాత్రల కోసం ఆర్టీసీ బస్సులు

**- డిపో మేనేజర్ రవీంద్రనాథ్**

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ విద్యాసంస్థలు, గురుకుల పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టిఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయని హుజురాబాద్ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సులు కెపాసిటీని బట్టి వినియోగించుకోవచ్చని, ఈ అవకాశాన్ని విద్యాసంస్థల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు 9959 225924, 9704833971 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## సురక్ష ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని సురక్ష మల్టి స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన చికిత్స చేశారు కడుపు నొప్పి తో వచ్చిన ఓ మహిళ కడుపు లో నుండి మూడు కిలోల కణితి తొలగించి మహిళా ప్రాణాలు కాపాడడంతో పలువురు ఆ వైద్యులను ప్రశంసిస్తున్నారు. జమ్మికుంట పట్టణంలో గల సురక్ష మల్టీస్పెషాలటి హాస్పిటల్‌లో 44 సంవత్సరాల వయస్సు గల మహిళ కడుపు నొప్పితో 4నెలల నుండి బాధపడుతు స్థానికంగా ఉన్న సురక్ష ఆసుపత్రిలో డా. కె.స్వర్ణలతను సంప్రదించింది ఆమెకు స్కానింగ్ చేసి అనంతరం గర్భశయంలో పెద్ద కణితి ఉందని గుర్తించి ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్ లో భాగంగా ఆ మహిళ యొక్క గర్భశంచి నుండి 3 కిలోల కణతిని తొలగించారు. డాక్టర్ స్వర్ణలత డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ సుమన్ వైద్య బృందం విజయవంతంగా శస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించి మహిళా ప్రాణాలను కాపాడడంతో మహిళ కుటుంబ సభ్యులు సురక్ష హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్షేమ హాస్టళ్లలో సిబ్బందిని పెంచి మెనూ అమలుపరుచాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సిబ్బందిని పెంచి కొత్త మెనూ అమలుపరచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్‌లు ప్రభుత్వాన్ని కోరారు.కరీంనగర్‌లో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరు మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాల్లో, సంక్షేమ హాస్టళ్ళలో మెనూ కొత్తగా ఆర్భాటంగా ప్రకటించారు. దీనిని బీసీ సంక్షేమ సంఘం తరుపున స్వాగతిస్తూ హర్షం ప్రకటించారు. గురుకులాల్లో సరిపడ సిబ్బంది ఉన్నది కానీ సంక్షేమ హాస్టళ్ళలో సరిపడ సిబ్బంది లేదని తెలిపారు.తక్కువ సిబ్బంది తో సంక్షేమ హాస్టళ్ళలో కొత్త మెనూ ఎలా అమలుపరుస్తారని అన్నారు. ప్రస్తుతం హాస్టళ్ళలో వంట సిబంది ఇద్దరు మాత్రమే ఉన్నారని వీరిలో ఎవరైనా సెలవులో ఆ హాస్టల్‌లో వంట పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. ముందుగా సంక్షేమ హాస్టళ్ళలో కనీసం నలుగురు సిబ్బంది ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అన్ని సంక్షేమ హాస్టళ్లలో బెడ్స్ తోపాటు రగ్గులు ఇవ్వాలని, చలి కాలంలో వేడి నీరు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్,వెంకటేష్,అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ రీజనల్ మేనేజర్ కార్యక్రమము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేడు శుక్రవారం రోజున ఉదయం 11.30గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు డయల్ యువర్ రీజనల్ మేనేజర్ కార్యక్రమము నిర్వహించబడునని కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ బి.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రయాణీకులు పై సమయములో తమ సమస్యలు, సలహాలు, సూచనలు సెల్ నెంబర్ 9959225931కు డయల్ చేసి తెలియజేయాలని కోరారు.

## మధురానగర్‌లో ఆరట్టు మహెూత్సవం

**సూర్య గంగాధర**



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్‌లో గురువారం ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అరటు మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిపారు.అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి గురు స్వాములు అయ్యప్ప స్వాములు,



భక్తులు నాలుగు వీధుల ఊరేగింపు చేశారు. భజన అయ్యప్ప నామ సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్వి నాయకులు మ్యాడగోని భరత్, రాపర్తి అరవింద్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీణవంక మండలంలోని వివిధ గ్రామాల్లో, పోతిరెడ్డిపల్లిలో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు, విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థికంగా సహాయం చేస్తున్నారని కొనియాడారు. ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల పాటు సంతోషంగా ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు యారా కుమార్, అంబాల శ్రావణ్, మిడిదొడ్డి సాయిరామ్, మిడిదొడ్డి సాయికుమార్, రాపర్తి అభిలాష్, రాపర్తి సాయికృష్ణ, మిడిదొడ్డి అభిలాష్, రాపర్తి నితిన్, అజయ్, వినయ్, యారా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ మొబైల్ స్టోర్ లో సరికొత్త మొబైల్ లాంచ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పట్టణంలోని టూ టౌన్ ఏరియా లోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో ఎక్స్ 200 సిరీస్ మొబైల్‌ను షాప్ యాజమాని పులి ప్రవీణ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యాజమాని పులి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి మంచి గొప్ప ఆఫర్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో మేనేజర్ కె.భాస్కర్, వికాస్ రావు, సయ్యద్ యాసీన్, శ్రీనివాస్ రెడ్డి,డిస్ట్రిబ్యూషన్,ఎన్.నరేష్‌కుమార్, కె.వ హేష్,షాప్ యజమాన్యం పులి ప్రవీణ్,వివో విబిఎ.షాబాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి జాతర

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి జాతరను గురువారం జాతర కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం పోచమ్మ బోనాలను, మంగళవారం ఘటంకొండ తీసుకురావడం, బుధవారం పెద్దమ్మతల్లి బోనాలు,గురువారం పెద్దమ్మ తల్లికి అభిషేకం, హెూమం తదితర కార్యక్రమాలను ముదిరాజు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీపెద్దమ్మతల్లి ఆలయ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గందే చిరంజీవి,కార్యదర్శి పిట్టల రాజేందర్,దేవస్థాన కమిటీ మెంబర్స్ అందరి ఆధ్వర్యంలో జాతర ను విజయవంతం చేయడం జరిగిందన్నారు.పెద్దమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ తెలంగాణ ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి మీడియా ఇన్చార్జి నెల్లి శంకర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రతిష్టాత్మకమైన పథకం ప్రజలు సహకరించాలి

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా డిజిటల్ పద్ధతిలో అర్హుల పేర్ల వివరాలను పొందుపరచడం జరుగుతుందనీ,ఈ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శిలకి అప్పగించడం జరిగిందనీ, ఇండ్ల నిర్మాణానికి దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరు ఈనెల 31 లోపు వారి యొక్క వివరాలను పంచాయతీ కార్యదర్శిలకి అందించాలని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా చిన్న గ్రామపంచాయతీల పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది కాబట్టి చిన్న గ్రామం పంచాయతీ జనాలు తొందరగా వారి వివరాలను పొందుపరచగలరని పంచాయతీ సెక్రటరీలకు సహకరించగలరని కోరుతున్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేడు శుక్రవారం రోజున ఉదయం 11.00 గం.ల నుండి 12.00గం.ల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమము నిర్వహించబడునని కరీంనగర్-1 డిపో మేనేజర్ ఐ.విజయమాధురి తెలిపారు.కావున కరీంనగర్-1 డిపో పరిధిలోని కరీంనగర్, మానకొండూర్, ఇల్లంతకుంట, బెజ్జంకి మరియు జమ్మికుంట మండలాల ప్రయాణీకులు తమ సమస్యలు, సలహాలు, సూచనలను సెల్ నెంబర్ 8121993780 కు కాల్ చేసి తెలియజేయాలని కోరారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి మాల మహానాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం హుజురాబాద్ మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు పాక సతీష్, పసుల స్వామి, కోడిగుటి ప్రవీణ్, కోడం నరసింగం, నీరటి రవి లు ఉన్నారు.

# ఆకర్షణీయమైన గృహాలు



- సామాన్యునికి అందుబాటులో ధరలు
- కోరుకున్న అన్ని హంగులు కొద్దిపాటి ఖర్చులోనే
- జగిత్యాలలో కొత్త పుంతలు తొక్కుతున్న నిర్మాణ రంగం

**సూర్య జగిత్యాల**

జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ తర్వాత జగిత్యాల శర వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇతర ప్రాంతాల నుండి ఉద్యోగుల వలసలు పెరిగిపోయాయి. వ్యాపారాలు దిన దిన అభివృద్ధి చెందుతుండగా కొత్త కొత్త పరిశ్రమలు వెలసి వాటిలో పని చేసే కూలీల కుటుంబాలతో పట్టణ పరిధి మరింత విస్తరిస్తుంది. పల్లె ప్రాంతాల నుంచి పట్టణానికి వలస వచ్చినవారు పట్టణ శివారు ప్రాంతాల్లో తమకు అనుకూలమైన బడ్జెట్ లో ఇండ్ల స్థలాలు



కొనుగోలు చేస్తున్నారు. అయితే నిర్మాణ రంగంలో అనుభవం లేకపోవడం, చేస్తున్న వృత్తి రీత్యా బిజీగా ఉంటూ గృహ నిర్మాణానికి సమయం కేటాయించలేక పోవడం వంటి సమస్యలతో సొంతింటి కల నెరవేరే పరిస్థితులు కనిపించడం లేదు. మరోవైపు ఇంటి నిర్మాణం ఎవరికైనా కాంట్రాక్టుకు ఇస్తే వారు డబ్బులు తీసుకుని పనులు ఎగ్గొట్టడం లేదా పరారవడం, పనులకు సతాయించడం వంటి సంఘటనలు పరిపాటిగా మారాయి. అలాంటి వారి సౌకర్యం కోసం మేమున్నామంటున్నారు పలు నిర్మాణ రంగ సంస్థలు. కస్టమర్ నమ్మకమే పెట్టుబడిగా నిర్మాణ రంగాన్ని ఎంచుకున్న పట్టణానికి చెందిన ప్రముఖుల కుటుంబాల నుంచి వచ్చిన పలువురు యువకులు మన్నికైన నిర్మాణాలు చేస్తూ వినియోగధారుల నుంచి మన్ననలు అందుకుంటున్నారు.

## నిర్మాణ రంగం ఉపాధికి మార్గం

చదువు ముగించుకున్న యువత ఎక్కువగా ఇతర రాష్ట్రాలు, దేశాల్లో స్థిరపడటానికి ఇష్టపడుతుంటారు. నెలకు లక్షల్లో జీతాలను తీసుకుంటూ లక్సరీ జీవితానికి అలవాటు పడుతుంటారు. అయితే జగిత్యాలకు చెందిన కొందరు యువకులు నిర్మాణ రంగాన్ని ఉపాధి మార్గంగా ఎంచుకున్నారు. పూర్తి నమ్మకంగా ప్రతి వస్తువు నాణ్యతలో రాజీ పడకుండా కస్టమర్ కోరుకున్న విదంగా ఇంటి నిర్మాణం చేపించి ఇస్తున్నారు, అది కూడా కొద్దిపాటి లాభాలతోనే. కస్టమర్ తో ఒప్పందం కుదుర్చుకున్నప్పటి నుండి వారు కోరిన బ్రాండ్ ఐటమ్ వాడుతూ సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసిచ్చి వినియోగదారుల నుండి మన్ననలు అందుకుంటున్నారు. తద్వారా నిర్మాణ రంగంతో ఉపాధి పొందుతున్నారు. వందలాది మంది కూలీలకు కూడా ఉపాధి కల్పిస్తున్నారు.

**విస్తరిస్తున్న పట్టణ పరిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ తర్వాత పట్టణానికి వలసలు పెరిగి పట్టణ శివారు ప్రాంతాల భూములకు రెక్కలు వచ్చాయి. నూతన గృహ నిర్మాణాలు శర వేగంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, గోవిందుపల్లి, గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం ఏరియాలలో నూతన నిర్మాణాలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. పట్టణానికి చెందిన ఓ నిర్మాణ రంగ సంస్థ తమ కస్టమర్లు కోరిన విధంగా కొత్త కొత్త డిజైన్ లలో ఆకర్షణీయమైన రీతిలో ఇంటి నిర్మాణాలు చేసి ఇస్తున్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్న ఊరిలోనే నిర్మాణ రంగంలో స్థిరపడి మంచి క్వాలిటీ తో ఇండ్లను నిర్మించి ఉపాధి పొందడమే కాకుండా కష్టమర్ల నమ్మకాన్ని నిలబెడుతున్న నిర్మాణ రంగ సంస్థల యాజమాన్యాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### నాణ్యతలో రాజీ పడకుండా ఇండ్లను నిర్మిస్తున్నాం

**-కోటగిరి అరవింద్, నిర్మాణ రంగ సంస్థ బాగస్వామి**



నిర్మాణ రంగంలో వాడే వస్తువుల ధరల హెచ్చు తగ్గులు నిత్యం పరిపాటి అయినప్పటికీ ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యత లో రాజీ పడం. కస్టమర్ తో ఒప్పందం చేసుకున్న విధంగా వారికి ఇంటిని నిర్మించి నిర్ణీత గడువులో వారికి అప్పగించడం మా బాధ్యత. అందువల్ల మా సంస్థపై నమ్మకంతో వినియోగదారులు మాతో ఇంటి నిర్మాణాలు చేపించుకోవడం కోసం ముందుకు వస్తున్నారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందించాలి

**-విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలి-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**

పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించాలని, అప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల మరింత గౌరవం పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను ఆయన తనీఖీ చేసారు. ముందుగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్థానిక పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలి ంచి సీపీ పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్స్ పరిశీలిం చడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగింది అనే వివరాలను పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్ లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసుల లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్ర ణకు తీసుకుంటున్న చర్యలు స్టేషన్ ఎస్.హెచ్. ఓ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే సామాన్య ప్రజలతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని కలిగించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని గుర్తు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వాడకంతో పాటు విజిబుల్ పోలీసింగ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, సత్వర స్పందన, టెక్నాలజీ వాడకం వంటి వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే వారిపై చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ కోల్ట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి ఘటన స్థలానికి త్వరగా చేరుకొని పోలీసు సేవలో అందించాలని తెలిపారు. పరిస్థితి అదుపు తప్పితే వెంటనే స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు, సిబ్బందికి సమాచారం అందించి సమస్య పెద్దది కాకుండా చూడాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను సీపీ ఆదేశించారు.




# పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్..

**సూర్య మెట్‌పల్లి:-**



జగిత్యాల జిల్లా పెద్దపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతులు లేకుండా లీవ్ తీసుకున్నందుకు, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రాజెక్టులను ముందస్తుగా నీటితో నింపండి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాజెక్టులకు సాగునీరు అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టులకు ఈ నెల ఆఖరి వరకు సాగునీరు అందించాలని తద్వారా నియోజకవర్గంలోని మల్కాపేట, ఫజుల్ నగర్, చందుర్తి ప్రాజెక్టు, జోగపూర్ చెరువు లను నీటితో నింపాలిసిందిగా పేర్కొన్నారు. ప్యాకేజ్ నైన్ లోని మల్కపేట రిజర్వాయర్ ఇదివరకే 1 టిఎంసి నీరు ఉందని మరో వన్ టిఎంసి నీటిని నింపే ప్రక్రియ చేపట్టాలని కోరారు.. తద్వారా వేములవాడ నియోజకవర్గంలోని రైతాంగానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.. అలాగే ఇప్పటికే కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, కుడి ఎడమ కాలువల పనులు ప్రారంభం కావాల్సి ఉందని ఇటీవల జిల్లా కలెక్టర్ భూ సేకరణకు పబ్లిక్ నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు.. కుడి ఎడమ కాలువల నష్టపరిహారం చెల్లించి, బొమ్మెన ప్రాజెక్ట్ కు నిధులను విడుదల చేయాల్సిందిగా మంత్రిని కోరారు. దీనికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే మల్కపెట రిజర్వాయర్ నీటితో నింపి, నష్టపరిహారం మరియు నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తా

**- అల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి దీక్షకు సంఘీభావం**

**సూర్య వేములవాడ**




సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ –అదిలాబాద్ –నిజామాబాద్ –మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు గత కొన్ని రోజులు ?గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఎవరు ఆందోళన పడొద్దని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని, ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని, ఏ ఒక్కరు అధైర్య పడద్దని త్వరలోనే ప్రభుత్వ మీకు శుభవార్త చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**- బొమ్మనపల్లి లో విషాదం.**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారము సాయంత్ర్ము నాలుగున్నర గంటల సమయంలో పాఠశాల నుండి తన ఇంటికి వెళ్తున్న క్రమంలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని బొల్లి మహి(7) అనే చిన్నారిని వెనుక నుండి వేగంగా ఢీ కొట్టిన టాటా ఎస్ వాహనం %ూ 23ు%6285 నెంబర్ గల పాల వ్యాన్,డ్రైవర్ రాకేష్ వెనుక నుండి అతివేగంగా ఢీకొట్టడం వలన తలకు తీవ్ర రక్తస్రావం జరిగి,విద్యార్థినికి తీవ్ర గాయాలు కాగా అక్కడున్న ప్రజలు గుమ్మికూడి గాయాలతో కొట్టుమిట్టాడుతున్న చిన్నారిని చూసి 108 లో కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లుగా పాప తండ్రి బొల్లి మహేష్ ఫిర్యాదు మేరకు పాల వ్యాన్ డ్రైవర్ను అదుపులోకి తీసుకోని డ్రైవర్ పైన కేసు నమోదు చేయడం జరిగిందని చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.. ఐదు రోజుల క్రితము ఈ గ్రామములో ఒక రోడ్డు ప్రమాదం జరిగి, ఒకరు మృతి చెందిన సంఘటన మరువకముందే మరో నిండు ప్రాణం బలికావడంతో గ్రామ ప్రజలు ఆందోళనలో పడ్డారు. చిన్నారి మృతదేహం వద్ద గుండెలు విలసెల రోదిస్తున్న కుటుంబ సభ్యులను చూసి అక్కడున్న జనాలు కన్నీటి పర్వతమయ్యారు.

### తెలంగాణ యూత్ పెడరేషన్ ఆధ్వర్యంలో

# "కరీంనగర్ టి 10 లీగ్ క్రికెట్ మ్యాచ్ " నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ టి 10 లీగ్ క్రికెట్ మ్యాచ్ తెలంగాణ యూత్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొన్నం శివగౌడ్ ఆర్గనైజేషన్లో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నాలుగు జిల్లాల నుండి 40 క్రికెట్ జట్టులు కరీంనగర్ లోని రా%శీ%పూర్ గిద్దె పెరుమాండ్ల గ్రౌండ్ లో 10 రోజులు హెూరా హెూరుగా క్రికెట్ మ్యాచ్ ల పోటీలు నిర్వహించారు. కప్ ప్రదానోత్సవ సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ మాట్లాడు తూ... క్రీడల వలన శరీర దారుఢ్యం , మానసిక ఉల్లాసం కలుగును, ఆటలలో పాల్గొనడం ముఖ్యమని గెలుపు ఓటములు దైవాదీనమన్నారు.




క్రికెట్ మ్యాచ్ కప్ దాతలు డా. బండారు రాజకుమార్, మర్రి సతీష్, బత్తిని అనిల్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గంగాధర్ రెడ్డి లు. ఆటలలో గెలుపొందిన మొదటి విన్నర్ జిఆర్ 11వ రాజేశం, 2వ విన్నర్ రహమత్11వ షా ఫీక్ టీం, 3వ విన్నర్ ఎస్పీ 11వ పొన్నం శివ టీం, 4వ విన్నర్ ఆర్పిఎ దిలీపు రెడ్డి టీం లు. ఆర్గనైజర్స్ అనిల్ నాయక్, ఉదయ్, నవీన్, హన్మంతు ఆర్గనైజేషన్లో వందల మంది పాల్గొన్న క్రీడాకారుల ఆనందోత్సాహల మధ్య గెలుపొందిన క్రికెట్ మ్యాచ్ జట్లకు కప్ లను ప్రదానం చేశారు. కెప్టెన్ కు వాకర్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ రెండు వేల రూపాయలు నగదు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాకర్లు, ప్రజలు, క్రీడాకారులు, క్రికెట్ మ్యాచ్ కప్ దాతలు డా. బండారు రాజకుమార్, మర్రి సతీష్, బత్తిని అనిల్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గంగాధర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

### యస్.సి.ఇ.ఆర్.టి. సైన్స్ సెమినార్‌లో

# పేపర్ ప్రజెంటేషన్‌కు ఎంపికైన పారమిత ఉపాధ్యాయుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు యస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణ ఆధ్వర్యంలో 21 డిసెంబర్ 2024 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో సెమినార్ పేపర్‌ను సమర్పించ డానికి ఆహ్వానించబడ్డారని పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు తెలిపారు. గణితాన్ని ఆనందదాయకమైన సాహసంగా మార్చడంలో వేద గణితం అనే అంశంపై ఆయన తమ పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. ఈ పరిశోధన పత్రం ప్రాథమికంగా వేద గణితాన్ని గణిత అభ్యాసంలోకి తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించింది. ముఖ్యంగా, ఇది విద్యార్థులకు సమస్యలను వేగంగా, సరిగ్గా పరిష్కరించడంలో సహాయపడుతుందని, ఫలితంగా విద్యార్థుల విజయావకాశాలను పెంచుతుందని వివరిస్తుంది. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌ని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యస్.సి.ఇ.ఆర్.టి), తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. మొత్తం తెలంగాణ రాష్ట్రం నుండి 31 పేపర్లు సెమినార్ ప్రెజెంటేషన్ కోసం యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఆహ్వానించబడ్డారు. పాఠశాల ఆవిష్కరణల కేంద్రం థీమ్ కింద పేపర్‌ను సమర్పించడానికి మొత్తం కరీంనగర్ జిల్లా నుండి యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఎంపిక చేయబడిన ఇద్దరు ఉపాధ్యాయులలో లలిత్ మోహన్ సాహు ఒకరు. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అనే అంశంపై యస్.సి.ఇ.ఆర్.టి. లో సాహు ఇప్పటికే రెండు సెమినార్ పేపర్‌లను సమర్పించారు. అంతేకాకుండా, ఆయన పరిశోధనా పత్రం "ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్" నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యన్.సి.ఇ.ఆర్.టి) ద్వారా జనవరి 2 నుండి 4 2025 వరకు యన్.సి.ఇ.ఆర్.టి న్యూ ఢిల్లీలో జరగనున్న యన్.సి.ఇ.ఆర్.టి నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రెజెంటేషన్ కోసం ఎంపిక



చేయబడింది. పారమిత విద్యాసంస్థలలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన, ఆవిష్కరణ పాఠ్యాంశాలను అమలు చేయడంలో కీలక పాత్ర. సాహును తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో కూడా సత్కరించింది. గ్లోబల్ అచీవ్‌మెంట్ అవార్డు, మైక్రో ఇన్నోవేషన్ అవార్డ్, గ్లోబల్ టీచర్ అవార్డు, గురు బ్రహ్మ అవార్డు, మెంటర్ ఎక్సలెన్స్ అవార్డు మరియు సావిత్రి బాయి పూలే జాతీయ అవార్డును విద్యా రంగంలో ఆయన చేసిన విలువైన సేవలకు గాను అందుకున్నారు. ఈ సెమినార్ కు ఎంపికైన సాహు ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు,వి .యు. యం. ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్ ఎం డి కాలనీ లో రోడ్డు ప్రమాదం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లోని డైట్ కాలేజీ ఎదురుగా జాతీయ రహదారి పై డీసీఎం వ్యాను కారును ఢీ కొట్టిన సంఘటన గురువారం జరిగింది కారు ఓనర్ పెండ్లి సంపత్ కుమార్ తండ్రి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆల్టో కారు హుస్నాబాద్ నుండి కరీంనగర్ కు వస్తుండగా డైట్ కాలేజీ వద్దకు రాగానే డీసీఎం వ్యాన్ కార్ వెనకాల ఢీకొట్టడంతో కారులో ఉన్న వ్యక్తి కాలు కు గాయాలు కావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరిగినప్పటికీ కారు బాగా డ్యామేజ్ అయిందని తెలిపారు. కేసు ఫైల్ చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# తనుగులలో వారసంత ప్రారంభం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలలోని తనుగుల గ్రామంలో నూతనంగా కూరగాయల వార సంతను గురువారం గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం గ్రామంలో జరిగే కూరగాయల అంగడి ద్వారా చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలం దరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్, పోశాల శ్రీనివాస్, మూల ప్రభాకర్, జక్కే కిరణ్, శ్రీనివాస్, చంద్రమౌళి, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నప్రసాద వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి - లావణ్య పెళ్లిరోజు సందర్భంగా మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి 200 మంది పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ముక్క శరత్ కృష్ణ, సెక్రెటరీ మ్యాడం శివకాంత్, బట్టు వినోద్, కొండ రాంబాబు, కొండ రాధిక , రవి కంటి కృష్ణ కిషోర్, కాంరెడ్డి నరసింహారెడ్డి, బట్టు రాజేందర్, రవీందర్ రాజు, కంభం ప్రసాద్ , మెతుకు కృష్ణ చైతన్య , మెతుకు విజయ , క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# వరి కొయ్యలను కాల్చొద్దు... కలియదున్నండి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను గురించి వ్యవసాయ విస్తరణ అధికారి జె. భాగ్య లక్ష్మి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారని, దీని ద్వారా పంటలకు మేలు చేసే కీటకాలు, వానపాములు నశించి భూసారం దెబ్బతింటుందని వివరించారు. గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోందని అన్నారు. రెండో పంట వేసేందుకు వీలుగా వాటిని రైతులు తగలబెడుతున్నారని, దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి నిస్సారంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వల్ల 10 కిలోల కార్బన్ మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డయాక్సైడ్ గాలిలో కలుస్తోందని, దీంతో వాయు కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయని పేర్కొన్నారు. రైతులు వరి కోశాక కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం కాబట్టి వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని రైతులకు అవగాహన కలిపిస్తున్నాం అని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో రోటరీ మల్చర్ యంత్రం ద్వారా ఈ వరి కొయ్య దొబ్బిని చిన్నచిన్న ముక్కలుగా మల్చింగ్ చేయడం ద్వారా వరి కొయ్య తొందరగా మునిగిపోయే అవకాశం ఉన్నది కాబట్టి 43 హెచ్.పి ట్రాక్టర్ ఉన్నవాళ్లు కెవికె జమ్మికుంట కు వెళ్లి ఈ రోటరీ మల్చర్ యంత్రాన్ని ఉచితంగా తీసుకొని ఈ కొయ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ గణేష్, ఏఈఓ రాకేష్, రైతులు పాల్గొన్నారు.

# బలగం' మొగిలయ్య మృతి పట్ల వినోద్ కుమార్ సంతాపం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బలగం సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం తెలిపారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని ఆయన పేర్కొన్నారు. మొగిలయ్యి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతు పలికిన

# అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఏదైనా చేయాలనే ఆలోచన ఉన్నవాడు.. నిరుద్యోగుల సమస్యలు తెలిసినోడు.. పట్టభద్రులకు అండగా నిలువాలనే ప్రణాళిక ఉన్నోడు.. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి మార్గం చూపేవాడు.. అధికారం ఇస్తేనే కాదు.. సమస్య ఉందని చెబితేనే సాయం చేసే మనసున్నోడు ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని చెప్పిన నాటి నుంచి ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నాడు. పాఠశాలలు, లైబ్రరీలు, కాలేజీలను సందర్శి స్తూ నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులతో సమావేశం అవుతున్నాడు. అంతేకాదు.. నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చేందుకు ప్రత్యేక యాప్ ప్రారం భించారు. స్టడీ మెటీరియల్ నూ పంపిణీ చేస్తున్నారు. ఇక సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత మేరకు సాయం చేస్తూ భరోసానిన్తాడు.. ఆత్మవిశ్వసమే ఆయుధంగా ముందుకు సాగుతూ పట్టభద్రులకు అండగా నిలుస్తున్నారు .కరీంనగర్ జిల్లా అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ ను కరీంనగర్ లో ఆదివారం సంఘ సభ్యులందరితో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాదు మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరై నూతన కమిటీని అభినంధించి శాలువాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని వెల్లడించారు..గౌరవ అధ్యక్షులుగాశ్రీ రా%శీ% విజయ్, కట్ల భాస్కర్, అధ్యక్షులు గా కట్టనాగరాజ్, ముఖ్య సలహాదారులు గా రామిడి మహేందర్ రెడ్డి, సతీష్ రాయ్ , ఉపాధ్యక్షులుగా రమేష్,సిబ్బి నేటిగిరిధర్, శ్రీనివాస్, పవన్, జనరల్ సెక్రటరీగాఅంకం శివ రామ్ , సహాయ సెక్రెటరీలుగా దుబాక వెంకటేష్, సాగర్, మంగళపల్లి శ్రీకాంత్, బడికల శ్రవణ్,గుడిసె దీపక్, కోశాధికారి లు గా గూ డా నరేష్, పిట్టల పవన్ కార్య వర్గ సభ్యులు గా కుంభం సాగర్ కుమార్, గౌనె విష్ణు వర్ధన్, సుంకరి శ్రీనివాస్, వరుకోలు రమేష్, గోపి కుమార్ లు నియామకం అయ్యారు.



# అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి


**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా నిన్నటి రోజున అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పనిగట్టుకొని వక్రీకరించి దుర్మార్గ రాజకీయాలు చేస్తుందని, అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించని చరిత్ర కాంగ్రెస్ కే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిందెవరని ప్రశ్నించారు. అంబేద్కర్ పై గౌరవం లేకుండా ఆయనను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు పనికిమాలిన రాజకీయాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేసి, ప్రజల ను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి నీచ రాజకీయాలు చేసిందన్నారు. నేడు మళ్లీ అదే విధంగా పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ట రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుట్రలు, పనికిమాలిన రాజకీయాలు దేశ ప్రజలందరికీ అర్థమవుతున్నాయని, వారి ఆందోళన, నిరసన కార్యక్రమాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్ కు భారతరత్న వచ్చిందన్నారు. బిజెపి సహకారంతో అంబేద్కర్ రాజ్యసభలో అడుగుపెట్టారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ను గౌరవిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ఇట్టి సమావేశంలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు వాసాల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు ,గుంజేటి శివ,కొత్తపల్లి కౌన్సిలర్ శేకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, ఓ బి సి మోర్చ నాయకులు అడిచేర్ల రాజు,బీజేపీ మండల అధ్యక్షులు సంతోష్, రతన్,శేకర్,ఆవుదుర్తి శ్రీనివాస్,తనుకు సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల దిష్టి బొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి ఆధ్వ ర్యంలో నగరంలోని ఇందిరా చౌక్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించడంతో పాటు గంగుల కమలాకర్ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్‌గా వ్యవహరించిన పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల చూపించిన తెగువను, ఆంధ్ర యం.పిల చేతిలో పెప్పర్ స్ప్రే దాడికి గురై తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించిన పోరాట పటిమను అవహేళన చేస్తూ, హుస్నాబాద్ ప్రజల ఆశీస్సు లతో శాసనసభ్యులుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అండ దండలతో అత్యంత ప్రాధాన్యత గల రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పొన్నం ప్రభాకర్‌ని ఉద్దే శించి మొట్టమొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన వారికి ఏమి తెలుస్తుం దని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. దిష్టిబొమ్మ దహనం సమయం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది.

## బ్రిటీషర్లను తలదన్నేలా అమిత్ షా...

**- అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం**

**- ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**సూర్య కరీంనగర్ టౌన్**



దేశాన్ని నిలువు దోపిడీ చేసిన బ్రిటిషర్లను తలదన్నేలా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని, నాడు దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలకు సైతం ఎదురొడ్డి పోరాడి, దేశానికి స్వాతంత్రం వచ్చాక దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు హక్కులు కల్పించడానికి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. గురువారం గులాం అహ్మద్ హుస్సేన్ ఒక పత్రిక ప్రకటనలో కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని పార్లమెంట్ సాక్షిగా దళితులపై ఉన్న కపట ప్రేమ బిజెపి నిజస్వరూపం బయటపడిందని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు అవమానపరచడం సిగ్గుచేటని అభివర్ణించారు.

## ఎన్ హెచ్ ఆర్ సి స్టేట్ ఈసీ సభ్యులుగా రావుల రాజేశం

**- హుజురాబాద్ మండల అధ్యక్షులుగా రాచర్ల వేణు**

**సూర్య, ఇల్లందకుంట**



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఇల్లందకుంట మండలానికి చెందిన ప్రముఖ కవి వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్ అధ్యాపకులు సాహితీవేత్త రావుల రాజేశం నియామకం కాగ, హుజురాబాద్ మండల అధ్యక్షులుగా రాచర్ల వేణును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేశారు. హుజరాబాద్ పట్టణం లో జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సామాజిక అంశాలపై చర్చించి అనంతరం ఈ నియామకాలను అంది ంచారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ప్రతి పౌరుడు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకో వాలని, హక్కులకు భంగం కలిగినా, ఉల్లంఘన జరిగినా భారత రాజ్యాంగ చట్టాల ప్రకారం ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, హనుమకొండ జిల్లా అధ్యక్షులు విసంపల్లి నగేష్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి ఎఫ్, ఈఎస్ఐ ప్రతి కార్మికుని హక్కు

**- అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులకు సమస్యలు**

**- బిఎంఎస్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కార్మికుడికి కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ ప్రధాన హక్కు లాంటివని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ అన్నారు.కార్మిక సంపర్క్ అభియాన్ లో బాగంగా గత రెండు రోజులుగా రాధాకృష్ణన్ కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా నాయకులతో కలిసి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని లేబర్ అడ్డ కార్మికులు, స్ట్రీట్ వెండర్స్, హ్యాండ్లూమ్ వర్కర్స్, బేకరీ వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో ఉద్యోగులు, పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్, బీడి కార్మికులను సమస్యలను బి ఎం ఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు ఉన్నాయని కార్మికులు ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు. బిఎంఎస్ నేతలు రాధాకృష్ణన్, పప్పుల సురేష్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలకు ప్రదాన కారణం యాజమాన్యాలకు అధికారులు ఇచ్చే అలసత్వం, నిర్లక్ష్యమే కారణమేనన్నారు. స్టేట్ వండర్స్ అమ్మకాలు జరిపే ప్రదేశాలు చూపించకుండా వారిని వేధింపులకు గురి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు రేణిగుంట శంకర్, నక్క అరుణ్, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలి

**- అఖిలపక్ష నాయకుల డిమాండ్**

**సూర్య, హుజురాబాద్**



రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా అమిత్ షా తీరును వారు తప్పు పట్టా రు. రాజ్యాంగ నిర్మాతను అవమానపరచడం రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తికి తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, లంకదాసరి లావణ్య, కదారి తిరుమల, వేల్పుల రత్నం, కొలిపాక శంకర్, ఎర్ర రమేష్, మోరే సతీష్, ఇల్లందుల సమ్మన్న, భీమోజు సదానందం, అన్నాడి సత్తిరెడ్డి, దాట్ల ప్రభాకర్, వేల్పుల ప్రభాకర్, తిప్పారపు భువన చందర్, సొల్లు సునీత, యూత్ కాంగ్రెస్ నాయకులు రేణికుంట్ల సందీప్,చిట్యాల రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిని క్రిస్మస్ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎక్లేసియా మినిస్ట్రీ రెవరెండ్ డాక్టర్ డి. డేవిడ్ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబ రాలు బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మాజీ ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ డేనియల్ డి. డేవిడ్ రాజు దయామని, పాస్టర్స్ ఏసుదాసు, రెవరెండ్ డాక్టర్ పిఆర్ నెల్సన్, ప్రేమ్ కుమార్, ఆనంద్, మార్క్, సామ్సన్ జాషువా, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆంగ్ల భాష పై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థు లకు ఆంగ్ల భాషపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, భవన్ ఇనిస్టిట్యూ ట్ ఆఫ్ స్పోకెన్ ఇంగ్లీష్ నిర్వాహకులు జి. దామోదర్ పిల్లలకు ఆంగ్ల భాష పై అవగాహన కల్పించారు. మొదట ఆంగ్లం అంటే భయం ఉండరాదని, అన్ని భాషల వలె ఆంగ్లము కూడా ఒక భాషేనని అన్నారు. భయపడకుండా ఆంగ్ల భాషలు నేర్చుకోవడం వల్ల సులభం అవుతుందని అన్నారు. వార్షిక పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి, తరచుగా ఇంగ్లీష్ సబ్జెక్టులో చేసే తప్పుల ను విద్యార్థులకు తెలుపుతూ, ఏ విధముగా చదివితే గరిష్ట మార్కులు సాధిం చగలమో సులభ పద్ధతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, ఆంగ్ల భాష అధ్యాపకురాలు ఆర్. రజిత, అధ్యాపకులు సుగుణ, తులసి దాసు, జ్యోతి, శైలజ, రేణుకా, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరంధిస్తం

**సూర్య జమ్మికుంట**



హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఐ వి వై పాఠశాలలో సీఎం కప్ 2024 అండర్ 15 చెస్ టోర్నమెంట్ పోటీలు

**- విజ్ఞానంతో కూడిన వినోదంతో విద్యార్థుల సృజనాత్మకత వెలికితీత**

**సూర్య కొత్తపల్లి**

జిల్లాస్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ 2024 అండర్ -15 చెస్ టోర్నమెంట్ పోటీలను కొత్త పల్లి మండలం లోని సీతారాంపూర్ లోని ఐ వి వై పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా స్థాయి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ , ఒలంపిక్ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ జి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ పసుల మహేష్ ,డైరెక్టర్ పసుల జయశ్రీ , కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీపాల్ రెడ్డి , ప్రిన్సిపల్ కోలమాలతి ,జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రవాన్ని ప్రారంభించారు .పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన విజయోత్సవాలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్ )ఆధ్వర్యంలో సీఎం కప్ 2024 పేరిట ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 36 క్రీడా విభాగాలుగా నిర్వహించిన నేపథ్యంలో డిసెంబర్ 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారని విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతతో కూడిన నైపుణ్యాలు వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చి ఈ పోటీ లలో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హాజరైన ముఖ్య అతిధులకు పాఠశాల చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు .ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఆటలలో చెస్ ఒకటిగా సుమారు 61 కోట్ల మంది ఇంటర్నెట్ లోను ,మెయిల్ ద్వారానో



ప్రపంచవ్యాప్తంగా ఈ పోటీలను ఆడుతారు దీంతో మేధాశక్తి ,విజ్ఞాన పరిజ్ఞానం, వ్యూహాత్మకత ,సృజనాత్మకత , కళా నైపుణ్యం పెంపొందించుకోవచ్చని వారి పేర్కొన్నారు .ఈ పోటీలకు ఐ వి వై పాఠశాల విద్యార్థులు , సిద్దార్ధ పాఠశాలల విద్యార్థులు ఇతర పాఠశాలల విద్యార్థులు 300 లకు పైగా విద్యార్థులు రిజిస్టేషన్ చేసుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ ఆటలలో పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం మధ్యాహ్నం సమయ ంలో భోజన సౌకర్యాలు కూడా కల్పించారు. చిన్న పెద్ద వయసు బేదం లేకుండా భారీ ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని రాజీవ్ రహదారిపై రాస్తారోకో

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిపోయినదని అంబేద్కర్ పేరుకు బదులు హిందు దేవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పోతారని మాట్లాడి మహనీయుడు



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచిన అమిత్ షా తిరును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తారోక తోపాటు దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మాతంగి శంకర్, వంతడుపుల సంపత్, కన్నం లక్ష్మణ్,పారునంది జలపతి, అలువాలా సంపత్,తుర్పటి అజయ్,సముద్రాల మల్లేష్,దావు అనిల్,కొమ్ము సంపత్,ఆలువాల అనిల్,కిన్నెర నరేష్,కొయ్యాడ మురళి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు కుటుంబ బంధాల పై అవగాహన కల్పించాలి

**-ఆకట్టుకున్న వెల్ బేబీ షో -ఆర్జీ-2 జీఎం బండి.వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా 8 ఇంక్లైన్ కాలనీలోని సెక్టార్ 3 డిస్పెసరి నందు వేల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న తనం నుండే కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలని, ఏది మంచి ఏది చెడో అని తెలియజేయాలని, క్రమశిక్షణతో, మంచి ఆరోగ్యపు అలవాట్లు చిన్న తనం నిండే నేర్పించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డీజీఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, డా. పద్మ, డా.సాహితీ, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాలమహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గురువారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మహానాడు నాయకులను తిమ్మాపూర్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది .అరెస్టులతో మాలలను అణిచివేయాలని చూస్తున్న సీఎం మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా మనకొండూర్ నియోజకవర్గంలో జాతీయ మాల మహానాడు నేతలను ముందస్తు అరెస్టు చేసి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక అంజనేయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ, వర్గీకరణ ఇతర రాష్ట్రాలు వ్యతిరేకిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడడం అదేవిధంగా మొన్న జరిగిన మాదిగ గ్లోబల్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మేము ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై వేసిన ఏక సభ్య కమిషన్ విచారణ పూర్తికాకుండానే కమిషన్ ను ప్రభావితం చేసేలా ముఖ్యమంత్రి వర్గీకరణకు అనుకూలమని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలా మతి భ్రమించి మాట్లాడటం సిగ్గుచేటని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ను మానుకోవాలని,మాల జనాభా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో మా వాటా మాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలను మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని పిలుపునిచ్చారు.



## పోటా పోటీగా కొనసాగుతున్న ఆలిండియా రెస్క్యూ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఝూర?ండ్ రాష్ట్రంలోని దన్బార్ పట్టణంలో బిసీసీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రెస్క్యూ కాంపిటేషన్ పోటీలు-2024 పోటా పోటీగా కొనసాగుతున్నాయి. గురువారం ఈ పోటీలలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, వెస్టన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ బృందాలు రోప్ రెస్క్యూ ప్రదర్శనను నిర్వహించాయి. అధికారిక పోటీలో భాగం కానప్పటికీ, ఈ ప్రదర్శన జట్ల నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఈవెంట్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా పోటీలు ముందుకు సాగాయి. ప్రమాదకర పరిస్థితుల నుండి వ్యక్తులను సురక్షితంగా తరలించడానికి మైనింగ్ కార్యకలాపాలలో రోప్ రెస్క్యూ పద్ధతులు కీలకం. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ రెస్క్యూ జనరల్ మేనేజర్ కాంరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెస్ట్ సూపర్డెంట్ బింగి మాధవరావు, టీం మేనేజర్లు మూర్తి,రాజేందర్ రెడ్డి తో పాటు సింగరేణి గ్రూప్ 'ఏ' జట్టుకు కెప్టెన్ గా కేకే ఓపెన్ కాస్ట్ హెడ్ ఓవర్ మెన్ కే. గణేష్ రామన్ (కెప్టెన్), పీ. శ్రీకాంత్, పీ.కుమార స్వామి,ఐ.లక్ష్మణ్,ఎస్.కే. ముదాసీర్ అలీ,జీ. రాకేష్, డీ. సాయి తేజ,కే.పూర్ణచందర్ సభ్యులు, గ్రూప్- 'బి' జట్టుకు అడ్రియాల గని సీనియర్ అండర్ మేనేజర్ కే.అనిల్ కుమార్ (కెప్టెన్),మురళి కృష్ణ (వైస్ కెప్టెన్), ఆర్.శ్రీకాంత్, రమేష్, యూ.శ్రీకాంత్, వెంకట సాయి, భాను, తదితరులు పాల్గొన్నారు.



## కళావిభాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కళా విభాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయ ంగలరని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశంలు పిలుపునిచ్చారు. ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ సదస్సు ఈ నెల 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, కావున తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులంతా పెద్ద ఎత్తున తరలి వచ్చి తెలంగాణ ఉద్యమ కళాకారుల సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల పోరం ఉత్తర తెలంగాణ కో-కన్వీనర్ బత్తుల శంకర్, కళాధర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు దెబ్బట చంద్రకళ, ఎం.భాస్కర్, కార్యదర్శి గట్టయ్య, సహాయ కార్యదర్శి నాగుల క్రిష్ణ, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, లలిత ఠాగూర్, జ్యోతి ఠాగూర్, మల్లేశ్, పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులలో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

**సూర్య వేములవాడ:**

దొంగతనం రెండు కేసులలో ఇద్దరు వ్యక్తులకు 12 నెలల జైలు శిక్ష, 2,000 రూపాయల జరిమాన విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు. న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తులకు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 2000 రూపాయలు జరిమానా విదించడం జరిగిందని పేర్కొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మాల నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య జూలపల్లి**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మండల మాల నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాల నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తే.. సహించేది లేదని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని,వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు సీఎం రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించడంతో రాష్ట్ర మాల సంఘం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలం నుండి మాల నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు వారిలో తెలుకుంట మాజీ సర్పంచ్ గొడిసెల రవి, కంకణాల జ్యోతిబస్, సొల్లు శ్యామ్, పాఠకుల మహేష్, పోచం తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ జిల్లా పోటీలలో అద్వితీ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో జరుగుతున్న సీఎం కప్ పోటీలలో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అసమానమైన ప్రతిభను కనబరిచి పలు ఈవెంట్లలో విజయాలను సాధించారు.పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ 60 మీ,200 మీ ల బాలికల విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను సుభిక్ష(7 వ ) కైవసం చేసుకుంది.అండర్ 14 బాలికల ఖో ఖో విభాగంలో విద్యాదీప్తి, ఆకాంక్ష(7,6 వ తరగతుల )విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.బాలుర విభాగంలో పన్విత్ (6 వతరగతి)విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అనుదీప్ సౌగాని మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక వార్షిక క్రీడా క్యాలెండర్ ను ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేసుకొని, అత్యుత్తమ వివిధ విభాగాల కోచ్ లచే నిత్యం చక్కని శిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని విద్యార్థులలో పెంపొందించడం జరుగుతుందన్నారు.ఇటు అకడమిక్స్ తో పాటు, విద్యార్థులు ఈ సంవత్సరం పలు టోర్నమెంట్లలో విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను కోచ్ లను డైరెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా మాధురి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని,అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పెండింగ్ లో ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు ఉన్నాయని దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు, యాజమాన్యాలు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.గురుకులాలలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని పెంచిన మెస్,కాస్మోటిక్ చార్జీలను అమలు చేయాలని,జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకులాలకు ఇటీవల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వెళ్లి సందర్శించిన గురుకులలోనే విద్యార్థులు పాము కాటుకు గురికావడం సిగ్గుచేట ని అన్నారు.పది రోజులుగా దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ వారికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్,మల్లారపు ప్రశాంత్,ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్,కుర్ర రాకేష్,సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలకు భగ్గుమన్న వామపక్ష పార్టీలు, దళిత సంఘాలు

## -బడుగు, బలహీన వర్గాలతో పాటు దళితుల గుండెల్లో దేవుడు గా కొలువుదీరిన అంబేద్కర్

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య

**సూర్య-గోదావరిఖని:**



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో ఇక్కడి వామపక్ష పార్టీల, దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు కె.కనకరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, న్యూడెమోక్రసీ నాయకులు ఐ.కృష్ణ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు జూపాక శ్రీనివాస్, టీబీజికేఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి, అంబేద్కర్ సంఘం నాయకులు కాంపెల్లి సతీష్, ఏఐటీయుసీ నాయకులు కవ్వంపెల్లి స్వామి పూలమాలలు వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ పేరును జపించే బదులు.. ఏ దేవుడిని స్మరించుకున్నా ఏడు జన్మల దాకా స్వర్గ ప్రాప్తి లభించేదని అమిత్ షా వ్యాఖ్యానించడం... అంబేద్కర్ ను కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలు సహించరని, రాజ్యాంగాన్ని, అంబేద్కర్. సేవలను బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రభుత్వం తుడిచి పెట్టే విధంగా కుట్రలు చేయడంలో భాగమే ఈ వ్యాఖ్యలు అని అన్నారు. కోట్లాది మంది దళితులు అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రతీక అని, ఆ మహనీయుడు వారికి దేవుడితో సమానం అనే విషయాన్ని బిజెపి నాయకులు గుర్తించాలని అన్నారు. భారత దేశంలో బడుగు, బలహీన వర్గాల, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన గొప్ప మేధావి అయిన అంబేద్కర్ ఆ ప్రజల గుండెల్లో దేవుడుగా కొలువై ఉన్నాడని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే సమాజానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ రాస్తా రోకో లో వామపక్ష పార్టీల, దళిత సంఘాలు, అంబేద్కర్ సంఘాల నాయకులు గౌతమ్ గోవర్ధన్, వేల్పుల కుమారస్వామి, సారయ్య, ఈ.నరేష్, పులి మోహన్, తోకల రమేష్, ఆరెల్లి పోచం, మహేశ్వరి, గుమ్మడి వెంకన్న, చంద్రశేఖర్, కన్నం లక్ష్మీనారాయణ, రమేష్ కుమార్, రేణుక, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు దళిత నాయకుల ఆగ్రహం..

**- అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన**

**సూర్య గంభీరావుపేట**



పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి ఆమిత్ షా బుధవారం రాజ్యాం గ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు దళిత సంఘాల నాయ కులు కండ్లకు నల్ల గంతలుకట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భ ంగా మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజా వీర్ మాట్లాడుతూ ఉన్నతమైన పదవిలో ఉన్న అమిత్ షా పార్లమెంటు సభలో అంబేద్కర్ అంబేద్కర్ అంటూ నాలుగు సార్లు వ్యంగంగా పిలిచి అంబేద్కర్ పేరు ఫ్యాషన్ గా మారిపోయిందని అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుడు పేరు పిలిస్తే ఏడు జన్మల పుణ్యఫలం లభిస్తుందని ఏద్దేవా చేయడం అంబేద్కర్ ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అందరి ప్రజల మనోభా వాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఆమిత్ షా పై ప్రధానమంత్రి మోడీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు రాజ్యాంగం పై విమర్శలు చేసినందుకు గాను దేశద్రోహం కేసు నమోదు చేసి క్యాబినెట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పాలని లేనియెడల మీ పార్టీని మీ నాయకులను ఊర్లలో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేందర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి బండ రమేష్ దోసల శంకర్ టేకుమల్ల బాలయ్య బండ నవీన్ పిట్ల రఘు నరేష్ సుదర్శన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడి వద్ద నగదు చోరీ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని యూనియన్ బ్యాంకులో వృద్ధుడిని నమ్మించి డబ్బులు ఎత్తుకు వెళ్ళిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బ్యాంకు ఖాతా నుండి అప్పుడే డ్రా చేసిన డబ్బులను మళ్లీ లెక్కించాలని ఓ దొంగ వృద్ధుడికి మాయ మాటలు చెప్పి నమ్మించి బ్యాంకులో నుండి పరార య్యాడు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన గుడిసె మాణిక్యం యూనియన్ బ్యాంక్ ఖాతా నుండి 20వేల రూపాయలు డ్రా చేశాడు వాటిని బ్యాంకు వారు లెక్కించి ఇచ్చినప్పటికీ వాటిని మళ్లీ లెక్కించాలని ఓ దొంగ వృద్ధుడిని మాయమాటలు చెప్పి నమ్మించాడు, మళ్ళీ లెక్కించి అందులో నుండి సుమారుగా 7000 రూపాయలను తస్కరించాడు అని మేనేజర్ తెలిపారు. అనుమానం వచ్చిన%ఎ% వృద్ధుడు మళ్ళీ డబ్బులను తిరిగి లెక్కించగా అందులో 13000 రూపాయలు మాత్రమే ఉన్నాయి 7000 రూపాయలుతగ్గడంతో వెంటనే బ్యాంకు మేనేజర్ కు తెలియజేశాడు. అప్రమత్తమైన బ్యాంకు సిబ్బంది సీసీ కెమెరాలు పరిశీలించి దొంగను గుర్తించి వేములవాడ పట్టణంలోని వైన్ షాప్ ముందు బ్యాంకు సిబ్బందికి కనిపించడంతో ఆ దొంగను తాళ్లపల్లి రాజేష్ పట్టుకొని పట్టణ స్థానిక పోలీసులకు అప్పగించారు. రాజేష్ ను బ్యాంకు మేనేజర్ తో పాటు బ్యాంకు సిబ్బంది అభినందించారు.

## మాల నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య ఇబ్రహీంపట్నం**




మాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన మాల నాయకుల ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల సంఘం మండల అధ్యక్షుడు దేవానందం ప్రధాన కార్యదర్శి వినోద్ గౌరవ అధ్యక్షులు శీను ఉపాధ్యక్షుడు రవి కోశాధికారి దినాకర్ నాయకులు ప్రకాష్ గంగాధర్ శేఖర్ ఆనంద్ అశోక్ రాజం రమణ మురళి తదితరులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.

## బలగం ఫేం పస్తం మొగిలయ్య మృతి తీరనిలోటు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ జానపద కళాకారుడు, బలగం చిత్రం ఫేం, తంబురా వాయిద్య కారుడు, గాయకుడు మొగిలయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందడం బాధాకరం, ఆయన మృతి జానపద కళా రంగానికి తీరనిలోటు అని ఆయన కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నాడు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవులు కళా కారులు అయిత అనిత, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ఓదెల గంగాధర్, గాయకులు మల్లిక్ తేజ, మహిపాల్, అభి, డాక్టర్ శ్యామ్ సుందర్ ఉన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కు చేంజ్ మేకర్స్ అవార్డు

**సూర్య, కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. న్యూ ఢిల్లీలోని కేంద్ర విజ్ఞాన కేంద్రం, హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించనున్న చేంజ్ మేకర్స్ అవార్డు ను మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి గురు వారం ఢిల్లీలో అందుకున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ 2.0లో భాగంగా సిటీ సాలిడ్ వేస్ట్ యాక్షన్ ప్లాన్ (సీఎస్ఈడబ్ల్యూఏపీ) అమలులో సత్ఫలితాలను సాధించినందుకు ఈ గుర్తింపు లభించినట్లు కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫోరమ్ అఫ్ ఫిజికల్ సైన్స్ మండల అధ్యక్షుడి గా చిన్నయ్య

**సూర్య,రాయికల్**

ఫోరమ్ అఫ్ ఫిజికల్ సైన్స్ రాయికల్ మండల శాఖ ఎన్నికలు జిల్లా అధ్యక్షులు మచ్చ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఇట్టి కార్యవర్గంలో మండల అధ్యక్షులుగా బొల్లె చిన్నయ్య (జిల్లా పరిషత్ హై స్కూల్) భూపతిపూర్,ప్రధాన కార్యదర్శి గా పొన్నం రమేష్ (జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్)రాయికల్, ఉపాధ్యక్షురాలు ఎ. పద్మ (జిల్లా పరిషత్ హై స్కూల్)రాయికల్, కోశాధికారి గా పొత్తూరి రవీందర్ (జిల్లా పరిషత్ హై స్కూల్) తట్లవాయి లు ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్న ఫోరమ్ సభ్యులకు,సహకరించిన జిల్లా అధ్య క్షులకు ధన్యవాదములు తెలియజేశారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేర్ణు

**సూర్య,ఇల్లంతకుంట**



ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తే సహించేది లేదని మాల మహానాడు మండల అధ్యక్షుడు ఎలుక రామ స్వామి అన్నారు.గురువారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న సందర్భంగా పోలీసులు మాలలను అరెస్టు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలుచేయనున్న సందర్భంగా దీనికి నిరసన వ్యక్తం చేసేందుకు అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై సూచన మాత్రమే చేసిందని, వర్గీకరణ చేపట్టాలని తీర్పులో వెల్లడించలేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు మామిడి సంజీవ్, బట్టి చంద్రమౌళి, మామిడి రాజేల్లం తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతుకల ప్రదర్శనను విజయవంతం చేయండి..రామంచ భరత్

**సూర్య సిరిసిల్ల టౌన్**

లక్ష డప్పులు,వెయ్యి గొంతుల భారీ ప్రదర్శనను మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27న సూర్యాపేటలో భారీ ప్రదర్శనను మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ నెల 27 నుంచి జనవరి 27 వరకు కళానాయకుల కవాతును నిర్వహిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడని వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలం తా సహకరించాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా పరిధిలోని మాదిగలు,మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గజ్జెల అశోక్ మాదిగ,రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్,ఎమ్మెస్ నాయకులు ఇంజం వెంకట స్వామి మాదిగ,గుండా థామస్,యేల గందుల బిక్షపతి,ప్రజా కళాకారులు ఆకునూరు దేవయ్య, పూదూరి సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.



